


Estd:2008

FEARLESS JOURNALISM, OUR HABIT, OUR HISTORY!

RNI.No.APTEL/2013/54714

నిరంతర వార్తా ప్రవంతి

# జనం

తెలుగు దినపత్రిక

NIRANTARA VAARTHA SRAVANTHI JANAM

Published from Guntur, Kurnool, Vijayawada and Hyderabad

గుంటూరు సంపుటి : 10 | సంచిక :64 | ఎడిటర్ : దావులూరి హనుమంతరావు | 13-12-2023 బుధవారం | పేజీలు : 8 | వెల : రూ. 1/-

# ఆర్టికల్ 370 రద్దు సరైనదే..

- జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది.
- వచ్చే ఏడాది ఎన్నికలు జరిపించండి : సుప్రీం








న్యూఢిల్లీ, డిసెంబర్ 12(జిఎన్ఎస్) : కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్370 రద్దుపై తాము జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. ఆర్టికల్ 370 తాత్కాలిక అధికరణం మాత్రమేనని స్పష్టం చేసింది. దాన్ని రద్దు చేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుందని తెలిపింది. జమ్ము కశ్మీర్ రాష్ట్రానికి అంతర్గత సార్వభౌమాధికారం లేదని తేల్చిచెప్పింది. రాష్ట్రపతి పాలన ఉన్న సమయంలో కేంద్రం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని సవాల్ చేయలేరని పేర్కొంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ మేరకు తీర్పు చెప్పింది. "భారత్‌లో విలీనం తర్వాత జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక సార్వభౌమాధికారం లేదు. తాత్కాలిక అవసరాల కోసమే ఆర్టికల్ 370 పెట్టారు. యుద్ధ పరిస్థితుల వల్లే ఆర్టికల్ 370ని ప్రవేశపెట్టారు. ఆర్టికల్ 370ని రద్దు చేసే అధికారం రాష్ట్రపతికి ఉంది. హక్కుల విషయంలో జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేకత ఏమీ లేదు. మిగతా రాష్ట్రాలు, యూటీలతో జమ్ము కశ్మీర్ సమానమే. ఆర్టికల్స్ 1, 370 ప్రకారం జమ్ము కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే. భారత రాజ్యాంగానికి సంబంధించిన అన్ని నిబంధనలు జమ్ము కశ్మీర్‌కు వర్తిస్తాయి. 370వ అధికరణను రద్దు చేస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వులు చెల్లుబాటు అవుతాయి." జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని కేంద్రాన్ని ఆదేశించింది సుప్రీంకోర్టు. 2024 సెప్టెంబర్ 30 లోగా జమ్ము కశ్మీర్‌కు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఈసీకి స్పష్టం చేసింది. మరోవైపు, జమ్ము కశ్మీర్ నుంచి లద్దాఖ్‌ను విభజించి కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చాలన్న నిర్ణయాన్ని సైతం సమర్థిస్తున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. న్యాయమూర్తులందరూ ఏకగ్రీవంగా రద్దును సమర్థించినప్పటికీ మూడు వేర్వేరు తీర్పులు వెలువరించారు. తనతో పాటు జస్టిస్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్ తరఫున సీజేఐ తీర్పు చెప్పారు. జస్టిస్ ఎస్‌కే కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా వేర్వేరు తీర్పులు వెలువరించారు. సీజేఐ వివరణతో ఏకీభవిస్తూనే భిన్నమైన కారణాలు పేర్కొంటూ తీర్పు రాశారు జస్టిస్ ఎస్‌కే కౌల్. ఆర్టికల్ 370 ఉద్దేశం జమ్ము కశ్మీర్‌ను క్రమంగా ఇతర రాష్ట్రాల స్థాయికి తీసుకురావడమేనని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దుకు జమ్ము కశ్మీర్ రాజ్యాంగ సభ అనుమతి అవసరమన్న

5 లో...

## కెసిఆర్‌ను పరామర్శించిన చంద్రబాబు



హైదరాబాద్, డిసెంబర్ 12(జిఎన్ఎస్) : హైదరాబాద్ సోమాజీగూడలోని యశోద ఆస్పత్రిలో తుంటి ఎముకకు శస్త్ర చికిత్స చేయించుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రముఖులు పరామర్శిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా కేసీఆర్ ఆరోగ్యం గురించి గవర్నర్ తమిళిసై వాకబు చేశారు. కేటీఆర్‌కు ఫోన్ చేసి ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించిన టీడీపీ అధినేత చంద్రబాబువైద్యుల పర్యవేక్షణలో ఉన్న కేసీఆర్‌ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధినేత చంద్రబాబు నాయుడు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ త్వరగా కోలుకోకుంటున్నారని, ఆరు వారాల్లో సాధారణ జీవితం గడుపుతారని చంద్రబాబు ఆకాంక్షించారు. "కేసీఆర్‌ను పరామర్శించడానికి వచ్చాను. డాక్టర్లతో కూడా మాట్లాడాను. ఆయన కోలుకోవడానికి ఒక ఆరు వారాలు సమయం పడుతుందని చెప్పారు. వారు చెప్పిన మాటలు విన్న తర్వాత తృప్తి కలిగింది. తొందరగా రికవరీ కావాలని, మళ్లీ ప్రజాసేవకు రావాలని కోరుకుంటున్నాను. ఒక్కోసారి జీవితంలో దురదృష్టకరమైన ఘటనలు జరుగుతాయి. వాటన్నింటిని దాటుకుని ముందుకు వెళ్లాలి." కేసీఆర్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పరామర్శించారు. ఆయనకు అందుతున్న వైద్యసేవలపైనా భట్టి ఆరా తీశారు. కేసీఆర్ వేగంగా కోలుకుంటున్నారని ఆయన తెలిపారు. మరోవైపు సినీ ప్రముఖులు చిరంజీవి, ప్రకాష్ రాజ్ తెలంగాణ మాజీ సీఎంను కలిసి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. కేసీఆర్‌ను బీఎస్పీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ప్రముఖుల పరామర్శల దృష్ట్యా సోమాజీగూడ వద్ద భద్రతను కట్టుదిట్టం చేసి వాహనాల రాకపోకలను పోలీసులు నియంత్రిస్తున్నారు. ఆదివారం యశోద ఆసుపత్రికి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను పలకరించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మంత్రి సీతక్క వెళ్లారు. ఆ తర్వాత తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. హనుమంతరావు వెళ్లి కేసీఆర్ ఆరోగ్యపై వాకబు చేశారు.

## కార్యాలయాల తరలింపు పిటిషన్ నేటికి వాయిదా




అమరావతి, డిసెంబర్ 12 : సీఎం క్యాంపు ఆఫీసు, ఇతర పరిపాలనకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై నేడు హైకోర్టులో మరోసారి విచారణ జరిగింది. విశాఖకు ప్రభుత్వ కార్యాలయాల తరలింపు నిలిపివేయాలన్న పిటిషన్‌పై విచారణ జరగగా, తదుపరి విచారణను రేపు మధ్యాహ్నానికి హైకోర్టు వాయిదా వేసింది. డిసెంబర్ 8వ తేదీన సైతం కోర్టులో ఇరువైపులా వాదనలు వినిపించగా, న్యాయస్థానం తదుపరి విచారణను ఇవాళ్టికి వాయిదా వేసింది. ఉత్తరాంధ్ర అభివృద్ధి పేరుతో కార్యాలయాలను విశాఖకు తరలిస్తున్నారని రాజధాని పరిరక్షణ సమితి జీవో నెం. 2283ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై స్టే ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరింది.ప్రభుత్వం కార్యాలయాలు తరలించేందుకు యత్నిస్తోందని, మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ తరఫు న్యాయవాది మురళీధర్ కోరారు. కార్యాలయాల తరలింపునకు ప్రభుత్వం అంతర్గత ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం తరఫు న్యాయవాది కార్యాలయాల తరలింపు ఇప్పటికిప్పుడు ఏమీ జరగదని తెలిపారు. సీఎం క్యాంప్ కార్యాలయాల తరలింపు, పరిపాలనకు సంబంధించి నవంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం జీవో 2283ను విడుదల చేసింది. ఆ జీవోలో విశాఖలో సీఎం క్యాంపు కార్యాలయం, వసతి సదుపాయం, మంత్రులు, సీనియర్ అధికారులకు ట్రాన్సిట్ వసతి గుర్తింపు కోసం అధికారుల కమిటీని నియమించినట్లు తెలిపింది. ఉత్తరాంధ్ర అభివృద్ధి సమీక్షల కోసం సీఎం జగన్ విశాఖలో బస చేయాల్సి ఉన్నందున క్యాంప్ ఆఫీసు, బస గుర్తింపు కోసం ఓ కమిటీని ఏర్పాటు చేశామని విశాఖ నుంచే జగన్ పరిపాలన చేయనున్నారంటూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.%ూవ్‌ఉఱశీఅ ఱఅ ఎఱసస్త్ర జశీబతీ ఖస్త్రుఱఅర్ +ూ% 2283: ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పర్యవేక్షణ, సమీక్ష పేరుతో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సవాలు చేస్తూ అమరావతి పరిరక్షణ సమితి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. రాష్ట్ర రాజధాని అమరావతే అంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘిస్తూ కార్యాలయాలను తరలిస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. మిలేనియం టవర్స్‌ను ప్రభుత్వ కార్యాలయాలకు అనువుగా మార్చడం ఐటీ పాలసీని ఉల్లంఘనగా, విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) ప్రాంగణాన్ని ప్రభుత్వ కార్యాలయాలుగా మార్చడాన్ని ఎన్ఎంసీ నిబంధనలను ఉల్లంఘనగా ప్రకటించాలని పిటిషనర్లు కోరుతున్నారు. అదే విధంగా జీవో 2283ని తక్షణమే నిలుపుదల చేసి, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై గతంలో పలుమార్లు విచారణ జరగగా, తాజాగా నేడు మరోసారి విచారణ జరిపిన న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

## వైఎస్ఆర్ లా నేస్తం నిధులు విడుదల

క్యాంప్ ఆఫీస్‌లో బటన్‌నొక్కి విడుదల చేసిన సిఎం




తాడేపల్లి, డిసెంబర్ 12 : వైఎస్సార్ లా నేస్తం రెండో విడతలో 2,807 యువ న్యాయవాదులకు రూ. 8 కోట్ల ఆర్థిక సాయం సీఎం జగన్ విడుదల చేశారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన వైయస్సార్ లా నేస్తం రెండో విడత నిధులను నేరుగా బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లోకి విడుదల చేశారు. ఈ

5లో...

## నాదెండ్ల మనోహర్ అరెస్టు అప్రజాస్వామికం

- విడుదల చేయకపోతే విశాఖ వచ్చి పోరాడుతా
- టైకూన్ జంక్షన్ తెరవాలని కోరితే అరెస్టు చేస్తారా
- అక్కడికే వచ్చి తేల్చుకుంటా : పవన్



మంగళగిరి, డిసెంబర్ 12 : టైకూన్ కూడలి రోడ్డు మూసివేతపై జనసేన నాయకుల ఆందోళన ఉద్రిక్తంగా మారింది. నాదెండ్ల మనోహర్ సహా జనసేన నేతల్ని, కార్యకర్తల్ని, వీర మహిళల్ని పోలీసులు అరెస్టు చేయడంతో ఉద్రిక్తత ఏర్పడింది. విశాఖ టైకూన్ జంక్షన్ తెరవాలని కోరితే, అరెస్టు చేస్తారా అని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసినవారిని విడుదల చేయకపోతే, విశాఖకు వచ్చి పోరాడతానని పవన్ కల్యాణ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విశాఖ టైకూన్ కూడలి నుంచి వీఐపీ రోడ్డు వైపు వెళ్లే మార్గాన్ని మూసివేయడంపై, జనసేన ఆందోళనకు దిగారు. వీఐపీ రోడ్డు వైపు వెళ్లే మార్గాన్ని మూసివేయడంతో ప్రయాణికులు సుమారు 2 కిలోమీటర్లు అదనపు దూరం ప్రయాణం చేయాల్సి వస్తోందని జనసేన ఆరోపించారు. స్థానిక ఎంపీ నిర్మిస్తున్న బిల్డింగ్ అమ్మకాలు పెంచుకోవడం కోసం ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని నేతలు మండిపడ్డారు. నాదెండ్ల మనోహర్ సహా జనసేన నేతల్ని, కార్యకర్తల్ని, వీర మహిళల్ని పోలీసులు అరెస్టు చేయడంతో ఉద్రిక్తత ఏర్పడింది. పవన్‌కల్యాణ్‌టైకూన్ కూడలి రోడ్డు మూసివేతపై జనసేన నాయకుల ఆందోళన ఉద్రిక్తంగా మారింది. వీఐపీ రోడ్డులోనే పెద్దఎత్తున పోలీసులు మోహరించి, అటువైపు వచ్చిన నాయకులను అదుపులోకి తీసుకున్నారు. టైకూన్ కూడలి ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ను నోవాటెల్ హోటల్ లోనే పోలీసులు ఆపేశారు. హోటల్ గేటు వద్దకు వచ్చిన మనోహర్ బయటికి రాకుండా అడ్డుకున్నారు. పోలీసుల తీరుపై నాదెండ్ల మనోహర్ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు లేదా అని ప్రశ్నించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలు మానుకోవాలని వైసీపీ నేతలకు సూచించారు. వీఐపీ రోడ్డు వైపు వెళ్లే మార్గాన్ని మూసివేయడం వల్ల ప్రయాణికులు సుమారు 2 కి.మీ మేర అదనపు దూరం వెళ్లాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఎంపీ నిర్మిస్తున్న బిల్డింగ్ సేల్స్ పెంచుకోవడం కోసం ప్రజలను ఇబ్బందికి గురిచేస్తున్నారని ఆరోపించారు. వాస్తు దోషం తొలగించుకోవడానికి రోడ్లు మూసివేయడం అన్యాయం అని పేర్కొన్నారు. ఈ విషయమై పోలీసు ఉన్నతాధికారులు ఆలోచన చేయాలని మనోహర్ పేర్కొన్నారు. డివైడర్ తొలిగించే వరకు జనసేన పోరాడుతుందని, ఈ ప్రభుత్వానికి ఇంకా మూడు నెలలు మాత్రమే గడువు మిగిలి ఉందిని నాదెండ్ల వ్యాఖ్యానించారు. నాదెండ్ల మనోహర్ సహా జనసేన పార్టీ నాయకుల అరెస్టును, ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఖండించారు. అరెస్టులు అప్రజాస్వామికమని పవన్ వెల్లడించారు. విశాఖ టైకూన్ జంక్షన్ తెరవాలని కోరితే, అరెస్టు చేస్తారా అని నిలదీశారు. జనసేన శ్రేణులపై పోలీసులు వ్యవహరించిన తీరు సరికాదని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసినవారిని విడుదల చేయకపోతే, విశాఖకు వచ్చి పోరాడతానని పవన్ కల్యాణ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాదెండ్ల మనోహర్ అరెస్టు అప్రజాస్వామ్యమని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ ధ్వజమెత్తారు. విశాఖలోని టైకూన్ జంక్షన్ తెరవాలని కోరితే, అక్రమంగా అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. నాదెండ్ల మనోహర్‌తో పాటుగా పార్టీ నేతలను తక్షణమే విడుదల చేయాలని పోతిన వెంకట మహేష్ డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్, గంజాయి మాఫియాకు అండగా నిలుస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 3వేల కిమీ మైలు రాయిని అధిగమించిన యువగళం

పైలాన్ ఆవిష్కరణలో పాల్గొన్న బ్రాహ్మణి, మోక్షజ్ఞ




తుని, డిసెంబర్ 12 : తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర 3వేల కిలోమీటర్ల మైలురాయిని అధిగమించింది. 3వేల కిలోమీటర్ల పాదయాత్రకు గుర్తుగా కాకినాడ జిల్లా తుని మండలం తేటగుంట సమీపంలోని రాజులకొత్తూరు వద్ద లోకేశ్ పైలాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణి, మోక్షజ్ఞ, దేవాన్ష్‌పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి లోకేశ్ ముందుకు సాగారు. 219వ రోజు ఆదివారం 16.3 కి.మీ నడిచిన లోకేశ్ ఇప్పటివరకు 3,006.7 కిలోమీటర్లు ప్రజలతో కలిసి

5 లో...

## సంపాదకీయం...

# మానవ హక్కులకు 75 ఏళ్లు

భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించేందుకు కొన్ని హక్కులుంటాయి. ఇవీ కులం, మతం, జాతి, లింగం, జాతీయత, భాషతో సంబంధం లేకుండా అందరికీ సమానంగా కల్పించబడేటివి. పౌరులందరికీ నాణ్యమైన జీవితాన్ని అందించి, ఆత్మగౌరవ జీవనానికి ఆయువు లాంటివి. ఇందులో జీవించే హక్కు, స్వేచ్ఛ, బానిసత్వం, హింస నుంచి విముక్తిని కలిగి ఉండడం మొదలుకొని%ూ% అభిప్రాయం, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, పని, విద్య హక్కు వంటివి మరెన్నో వున్నాయి. వివక్ష లేకుండా ప్రతి ఒక్కరూ ఈ హక్కులకు అర్హులు. మానవ హక్కుల రక్షణకు 1948 డిసెంబరు 10న ఐక్యరాజ్యసమితి సార్వజన మానవ హక్కుల ప్రకటనను ఆమోదించింది. వీటి పట్ల అవగాహన కల్పించడానికి ఏటా డిసెంబర్ 10న 'అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం' జరుపుకుంటున్నారు. ఈ ఏడాది అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అనే ఇతివృత్తంతో ఈ రోజును నిర్వహించుకోవడం జరుగుతున్నది. ఈ విశ్వ మానవ హక్కుల ప్రకటనకు 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రాధాన్యత సంతరించుకొన్నది. వ్యక్తి స్వేచ్ఛ- హక్కులపై జారీ చేయబడిన మాగ్నాకార్టా 1215 తరువాత విశ్వమానవ హక్కుల ప్రకటనే కీలకమైనది. ఐక్యరాజ్యసమితి సాధించిన గొప్ప విజయాలలో సమగ్ర మానవ హక్కుల ప్రకటన ఒకటి. వీటిని అన్ని దేశాల ప్రజలు కోరుకున్నారు. హక్కులను ప్రోత్సహించి, రక్షించడానికి పలు దేశాల రాజ్యాంగాలలో పొందుపరిచారు. ఐరాస మానవ హక్కుల ప్రకటన భారత్‌తో సహా పలు దేశాల రాజ్యాంగాలకు స్ఫూర్తినిస్తోంది. ఐరాస సభ్యదేశాలు పౌర, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, మతపరమైన హక్కుల రక్షణకు, అంతర్జాతీయ ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఈ ప్రకటన పునాదిగా నిలిచింది. మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యవసరం. కానీ అనేక సందర్భాల్లో అవి ఉల్లంఘనలకు గురికావడం ఆందోళన కలిగిస్తున్నది. శాస్త్ర సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ సమాజంలో ఇంకా జాతి, భాష, కుల, మతాల జాడ్యం వీడలేదు. అధికులమనే దురహంకారం, సంకుచిత భావజాలాల వలన మానవ హక్కుల ఉల్లంఘనకు దారితీస్తోంది. భారత దేశంలో అనాదిగా పాతుకుపోయిన కుల వ్యవస్థ, అస్పృశ్యత, అంటరానితనంతో బడుగు, బలహీన వర్గాలు వివక్షకు గురైనారు. వీరంతా రాజ్యాంగం అమల్లోకి వచ్చే వరకు సమానత్వానికి ఆమడ దూరంలోనే ఉన్నారు. వీరి విముక్తి కోసం భారత దేశంలో బి. ఆర్. అంబేడ్కర్, జ్యోతిభా పూలేలు అలుపెరగన పోరాటం చేశారు. అయినప్పటికీ నేటికీ పట్టణాల్లో దళితులు ఇల్లు అద్దెకు అడిగితే కులమడుగుతున్నారు. పారిశుద్ధ కార్మిక వృత్తిలో సైతం వారే కొనసాగుతున్నారు. అనగా కులం పేరుతో మానవ హక్కుల ఉల్లంఘనలు ఏ మేరకు జరుగుతున్నాయో అర్థమవుతుంది. స్త్రీలు, బాలికల, వృద్ధులపై హింస పెరుగుతున్నాయని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో పేర్కొనడం ఆందోళన కలిగిస్తుంది. లాకప్ మరణాలు మానవ హక్కులకు తీవ్ర వివాదం కలిగిస్తున్నాయి. మరో వైపు గోవధ పేరుతో దాడులు, మతం పేరుతో అల్లర్లకు దారి తీస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చాక కాలం చెల్లిన చట్టాల వల్లే కాదు.. చీకటి చట్టాల వల్ల కూడా మానవ హక్కులు ప్రమాదంలో పడిన ఉదంతాలున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం- 1958 కింద అపరిమిత అధికారాల వల్ల సైన్యం హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. మణిపూర్‌లోని ఈరోన షర్మిల పోరాటంతో ఈ చట్టాన్ని కేంద్రం ఎత్తివేసింది. ప్రభుత్వం చేసిన చట్టాలలో సమాచార సాంకేతిక చట్టం 2000లోని సెక్షన్ 66-ఎ కింద సామాజిక మాధ్యమాల ద్వారా హానికర /అసభ్యకరమైన సందేశం పంపించడాన్ని నేరంగా పరిగణిస్తూ.. ఈ సెక్షన్ వీలు కల్పిస్తుంది. అయితే, సెక్షన్ 66-ఎ పౌరుల భావవ్యక్తీకరణ స్వేచ్ఛను హరిస్తుందని పేర్కొంటూ.. 2015లో ఎట్టికేలకు సుప్రీం కోర్టు దానిని రద్దు చేసింది. మరో వైపు దేశద్రోహం పేరుతో ఐపిసి సెక్షన్ 124 కింద పౌరులపై ఇష్టారీతిన కేసులు నమోదు చేసి జైల్లో పెట్టడాన్ని సుప్రీం కోర్టు తప్పు పట్టింది. మాజీ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ నేతృత్వంలోని ధర్మాసనం దీన్ని పునః సమీక్షించాలని కేంద్రానికి సూచించింది. ఇటీవల మణిపూర్‌లోని రెండు తెగల మధ్య ఘర్షణలు అమానవీయమైన సంఘటనలకు దారితీశాయి. దీంతో అక్కడ తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘనకు దారి తీసిన సంగతి మనకు తెలిసిందే. దేశాల్లో యుద్ధాలు, తీవ్రవాదం వలన ప్రజాస్వామిక వాతావరణం దెబ్బతింటుంది. ఇటీవల రష్యా -ఉక్రెయిన్, ఇజ్రాయెల్- పాలస్తీనాల మధ్య యుద్ధాల వలన లక్షలాది మంది శరణార్థులుగా మారారు. ఈ యుద్ధ వాతావరణం ప్రజల హక్కులను తీవ్రంగా హరించింది. అంతర్జాతీయ సంస్థలకు తలొగ్గి ప్రభుత్వాలు చేసుకునే వ్యాపార, వాణిజ్య ఒప్పందాలు సైతం ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నాయి. %మానవ హక్కులు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు సంబంధించిన అంశమే కాదు.. అనేవి సార్వత్రిక, సమ సమాజ శైలికి చెందినవి. అటువంటి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. ఈ క్రమంలో భారత్‌లో మానవ హక్కుల పరిరక్షణకు 1993 అక్టోబర్ 12న మానవ హక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఇది ఒక చట్టబద్ధమైన సంస్థ. కాలం చెల్లిన చీకటి చట్టాలు, సెక్షన్ల వలన ప్రజల వాక్ స్వాతంత్ర్యం.. భావ ప్రకటనా స్వేచ్ఛ హక్కుకు తీవ్ర విఘాతం ఏర్పడుతున్నది. వీటిని సమీక్షించి రద్దు చేయాలి. భారత రాజ్యాంగంలో మానవ హక్కులకు సంబంధించి ఎన్నో విషయాలను పొందుపరిచారు. ఇందులోని శాసన వ్యవస్థ, పాలన వ్యవస్థ, న్యాయ వ్యవస్థలు సమన్వయంతో పని చేస్తే సంక్షేమ రాజ్యంగా ఆవిర్భవించి హక్కులు పరిరక్షించబడతాయి. కానీ ఇవి జవాబుదారీతనంగా వ్యవహరించకపోవడంతో సమాజంలో వివక్ష, అణచివేత, అసమానత, హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయి. 'రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల పేరుతో వ్యక్తి స్వేచ్ఛ, సామాజిక రక్షణ, భద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ప్రజలకు హక్కుల పట్ల ప్రభుత్వాలు అవగాహన కల్పించాలి. నిరంకుశ పాలకులు, ప్రభుత్వాల వలన కూడా ప్రజల మానవ హక్కులను హరించడం పరిపాటిగా మారింది. కావున ప్రజాస్వామ్య వాతావరణాన్ని ప్రభుత్వాలు ప్రోత్సహించాలి. న్యాయస్థానాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజల హక్కుల సంరక్షణలో కీలక భూమిక పోషించాలి. యుద్ధాలు, ఘర్షణలు లేకుండా ప్రపంచ దేశాల మధ్య శాంతిని నెలకొల్పే విధంగా ఐక్యరాజ్యసమితి చొరవ చూపాలి. అప్పుడే మానవ హక్కుల భంగం కలగకుండా ఉంటుంది.

-ఎడిటర్

# పరాకాష్ఠకు కాంగ్రెస్ పరాజయాలు



తాజాగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో కీలకమైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓటమి చెందడంతో 2024 ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు 28 రాజకీయ పక్షాలు కలిసి ఏర్పాటు చేసుకున్న ఉమ్మడి వేదిక 'ఇండియా' మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్నది. లోక్‌సభ ఎన్నికలకు గట్టిగా నాలుగు మాసాల వ్యవధి కూడా లేకపోవడంతో ఈలోగా 'ఇండియా' కూటమి లోపాలను సవరించుకొని, నాయకత్వ సమన్వయను పరిష్కరించుకొని, బలమైన ఉమ్మడి ప్రతిపక్షశక్తిగా రూపొందగలుగుతుందా? అనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణలో కూడా బిజెపి గెలుపొందే అవకాశాలు లేవని చాలా మంది పరిశీలకులు భావిస్తూ వచ్చారు. బిజెపి అంతర్గత సర్వేలు సహితం మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లలో పరాజయం తప్పదని ఆరు నెలల ముందుగానే స్పష్టం చేశాయి. దానితో ఈ నాలుగు రాష్ట్రాల్లో తామే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నామనే ధీమా కాంగ్రెస్ వర్గాలతో వ్యక్తం అవుతూ వచ్చింది. అయితే, తీరా ఫలితాలు వచ్చేసరికి అంచనాలు తారుమారయ్యాయి. కాంగ్రెస్ తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని దాదాపు అందరూ భావించిన చత్తీస్‌గఢ్‌లో సహితం ఎవ్వరూ ఊహించని ఆధిక్యతతో బిజెపి విజయం సాధించింది. తీవ్రమైన ప్రభుత్వ వ్యతిరేకత ఎదురవుతుందని భావిస్తున్న మధ్యప్రదేశ్‌లో దాదాపు మూడింట రెండొంతుల ఆధిక్యతతో బిజెపి పొందింది. పలువురు విశ్లేషకులు భావిస్తున్నట్లు ఈ ఫలితాలు బిజెపి విజయాల కన్నా కాంగ్రెస్ పరాజయాలను వెల్లడి చేస్తున్నాయి. మూడు కీలక రాష్ట్రాలలో బలమైన నాయకులుగా గుర్తింపు పొందిన మాజీ ముఖ్యమంత్రులను పక్కనపెట్టి కేవలం 'మోడీ గ్యారంటీ' నినాదంతో పోటీకి దిగిన బిజెపి నలుగురు కేంద్ర మంత్రులతో సహా 18 మంది ఎంపిలను పోటీకి దింపింది. ఓ విధంగా కొత్త నాయకత్వం ఆ రాష్ట్రాల్లో తీసుకొచ్చే ప్రయత్నం చేసింది. ముగ్గురు కేంద్ర మంత్రులతో సహా 14 మంది ఎంపిలు గెలుపొందారు. మరోవంక, కాంగ్రెస్ నాలుగు దశాబ్దాల క్రితం 'సంజయ్ బ్రిగేడ్' గా రాజకీయాల్లోకి వచ్చిన వారిపైననే ఇప్పటికీ ఎక్కువగా ఆధారపడింది. మధ్యప్రదేశ్‌లో కమల్‌నాథ్ (78), దిగ్విజయ్ సింగ్ (76), రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్ (72) నేతృత్వం వహించారు. వారి మొండి వైఖరి కారణంగా చివరకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలే విసుగు చెందారు. పైగా, వీరంతా ప్రత్యర్థి బిజెపిని కాకుండా సొంత పార్టీలోని ప్రత్యర్థులను కట్టడి చేయడం పట్లనే ఎక్కువగా దృష్టి సారించారు. పదేళ్ల తర్వాత తెలంగాణలో గెలుపొందిన ఉత్సాహం కాంగ్రెస్‌లో కనిపించకుండా ఈ ఫలితాలు చేశాయి. మరో నాలుగు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న సమయం లో ఈ ఫలితాలు సహజంగానే ప్రతిపక్షాలను కృంగదీస్తున్నాయి. బిజెపిలో వరుసగా మూడోసారి గెలవబోతున్నామనే ఉత్సాహం కలిగిస్తున్నాయి. ఈ ఫలితాలతో ఎట్లాగైనా బిజెపిని కట్టడి చేయడం కోసం 28 ప్రతిపక్షాలు కలిసి ఏర్పాటు చేసుకున్న 'ఇండియా' కూటమి భవిష్యత్ ప్రశ్నార్థకంగా తయారైంది. కాంగ్రెస్ పెద్దన్న ధోరణుల పట్ల మిగిలిన ప్రతిపక్షాలు ఆగ్రవేశాలు వ్యక్తం చేసేందుకు బలమైన కారణాలున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి తమతో పొత్తులు పెట్టుకోనందుకు ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్‌పై అసంతృప్తిగా ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీకి అంతగా ఉనికి లేదు. ఆ పార్టీ మొత్తం ఓట్లలో 0.5% కూడా పొందలేదు. అయితే కాంగ్రెస్‌కు సుహృద్భావాన్ని సృష్టించే ఉద్దేశంతో రెండు -మూడు సీట్లు వదిలిపెట్టి వుంటే రేపు ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువ సీట్లు కోరే అవకాశం ఉండెడిది. వాస్తవానికి మూడు నెలల క్రితం ముంబై భేటీలో నెల రోజుల లోపుగా రాష్ట్రాల స్థాయిలో సీట్ల సర్దుబాట్లు పూర్తి చేసుకోవాలని నిర్ణయించి ఒక కమిటీ కూడా ఏర్పాటు చేశారు. కానీ, కేవలం కాంగ్రెస్ వైఖరి కారణంగా ఈ అంశంలో ముందడుగు వేయలేకపోయారు. ఈ మూడు రాష్ట్రాల్లో విజయం సాధిస్తే తమ ప్రాబల్యం పెరిగి సీట్ల సర్దుబాట్లలో పెద్దన్న పాత్ర పోషించవచ్చనే కాంగ్రెస్ ఎత్తుగడ ఇప్పుడు ఎదురు తిరిగింది. మరో వంక, బిజెపిలో ఈ ఫలితాలు సృష్టించిన సంబరాలు చూస్తుంటే ప్రతిపక్షాలకు సహితం పరిమితులను గుర్తించి ఏదో విధంగా సర్దుబాట్లకు సిద్ధపడటం కన్నా మరో గత్యంతరం కనిపించడం లేదు. అయితే నాయకుల మధ్య నెలకొన్న 'అహంకార ధోరణులు' కారణంగా అవసరమైన కార్యాచరణ చేపట్టలేక, ఎన్నికలు సమీపిస్తున్నా చురుకుగా వ్యవహరించలేకపోతున్నారు. 2018లో ఈ మూడు రాష్ట్రాలలో ఓటమి చెందిన బిజెపి మరో ఆరు నెలల్లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఘన విజయం సాధించడం గమనార్హం. అందుకనే ఇప్పటికైనా జాగ్రత్త పడితే 2024 ఫలితాలపై అంతగా ఆందోళన చెందనవసరంలేదు. ప్రస్తుత రాజకీయ వాతావరణం బిజెపికి అనుకూలంగా కనిపిస్తున్నా ఆ పార్టీకి సహితం పూర్తిగా సానుకూల సంకేతాలు లేవని గమనించాలి. అందుకనే ఫలితాలు వచ్చిన తర్వాత బిజెపి అగ్రనాయకులలో మరింత ఆందోళన వ్యక్తం అవుతున్నది. మరుసటి రోజే ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యర్థులపై గతంలోకన్నా చాలా కరుకుగా వ్యవహరిస్తున్నారు. ఓ కాంగ్రెస్ ఎంపి వ్యాపారాలపై ఆదాయ పన్ను దాడులకు స్పందిస్తూ 'అవినీతి సొమ్ము కక్కిస్తాం' అంటూ ప్రధాని మోడీ చేసిన ప్రకటనలో ఓ విధమైన అసహనం వెల్లడి అవుతున్నది. జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు సందర్భంగా కశ్మీర్ విషయంలో నెహ్రూ ఘోర తప్పిదాలకు పాల్పడ్డారని అమిత్ షా ఆరోపించడం, ప్రజా పంపిణీ వ్యవస్థపై చర్చ సందర్భంగా ప్రతిపక్షాలను పీయూష్ గోయల్ 'పేదల వ్యతిరేకులు' అంటూ నిందించడం, డిఎంకె ఎంపి సెంథిల్ కుమార్ వ్యాఖ్యలపై 'దక్షిణ- ఉత్తరాది విభజన సృష్టిస్తున్నారు' అంటూ మండిపడటం వంటివి ఓ విధమైన అసహనాన్ని సూచిస్తున్నాయి. అందుకు కారణాలు లేకపోలేదు. మధ్యప్రదేశ్‌లో తప్ప రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లలో బిజెపి- కాంగ్రెస్ ఓట్ల మధ్య తేడా చాలా తక్కువగా ఉంది. ఈ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణను కూడా పరిగణనలోకి తీసుకుంటే బిజెపికన్నా కాంగ్రెస్‌కు 10 లక్షల ఓట్లు ఎక్కువగా వచ్చాయి. ఇక లోక్‌సభ సీట్లను పరిశీలిస్తే 2019లో కన్నా బిజెపికి తక్కువ సీట్లు ఈ రాష్ట్రాలలో వచ్చే అవకాశాలను వెల్లడి చేస్తున్నాయి. ఇప్పుడు ఎన్నికలు జరిగిన రాష్ట్రాలలో 83 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. 2019లో వీటిలో బిజెపికి 65, కాంగ్రెస్‌కు 6 సీట్లు మాత్రమే వచ్చాయి. ప్రస్తుత ఎన్నికలలో ఒక్కో పార్లమెంట్ స్థానానికి అసెంబ్లీవారీగా లభించిన ఓట్లను కలిపితే మధ్యప్రదేశ్‌లో బిజెపికి 24, కాంగ్రెస్‌కు 5 వచ్చాయి. 2019లో కాంగ్రెస్ 1 సీటు మాత్రమే గెలుచుకుంది. ఇక, చత్తీస్‌గఢ్‌లో బిజెపికి 8, కాంగ్రెస్‌కు 3. 2019లో కాంగ్రెస్‌కు 2సీట్లు మాత్రమే వచ్చాయి. రాజస్థాన్‌లో బిజెపికి 14, కాంగ్రెస్‌కు 11. 2019లో కాంగ్రెస్ ఒక సీటు కూడా గెలుచుకోలేదు. తెలంగాణలో బిజెపికి 1 సీటు కూడా వచ్చే అవకాశం లేదు. కాంగ్రెస్‌కు 9 సీట్లు వచ్చే అవకాశం కనిపిస్తున్నది. 2019లో బిజెపికి 4, కాంగ్రెస్‌కు 3 సీట్లు వచ్చాయి. మొత్తంగా చూస్తే బిజెపికి గత ఎన్నికలలో వచ్చిన సీట్లకన్నా 19 సీట్లు తక్కువగా 46 సీట్లు, కాంగ్రెస్‌కు 22 సీట్లు అదనంగా 28 సీట్లు లభించే అవకాశం కనిపిస్తుంది. అలా కాకుండా ఇండియా కూటమి పక్షాలు ఉమ్మడిగా పోటీ చేస్తే బిజెపి మరో 8 సీట్లు కోల్పోయి 38 సీట్లకు పరిమితం కావాల్సి ఉంటుంది. ఇండియా కూటమికి 36 సీట్లు లభిస్తాయి. ప్రముఖ ఎన్నికల విశ్లేషకుడు యోగేంద్ర యాదవ్ చేసిన ఈ అంచనా ఉహాజనితమే కావచ్చు. కానీ ఫలితాలు ఏకపక్షంగా మాత్రం ఉండే అవకాశం లేదని స్పష్టం అవుతున్నది. 2019లో మాదిరిగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే లోక్‌సభ ఎన్నికలప్పుడు పునరావృతం కావనుకుంటే, ఆ ప్రమాదం బిజెపి కూడా ఎదుర్కొనే అవకాశం లేకపోలేదు. 2019లో మాదిరిగా ఈ రాష్ట్రాలతో పాటు గుజరాత్, హర్యానా, ఢిల్లీలలో బిజెపి మరింతగా పుంజుకొంటుంది అనుకున్నా గతంలోనే పార్టీకి గరిష్ఠంగా ఈ రాష్ట్రాలలో సీట్లు ఆ పార్టీకి రావడం గమనార్హం. మరింతగా బలం పెంచుకొనే అవకాశం లేదు. కొద్దో గొప్పో ప్రతిపక్షాలకే అవకాశం ఉంటుందని గమనించాలి. 2019లో బిజెపి 303 సీట్లు గెలుచుకుంది. అంటే మెజారిటీ మార్కు కంటే కేవలం 30 సీట్లు ఎక్కువ గెలుచుకుంది. అయితే, 2024లో పశ్చిమ బెంగాల్, కర్నాటక, మహారాష్ట్ర, బీహార్ వంటి రాష్ట్రాల్లో ఆ పార్టీ పరిస్థితులు ఏమాత్రం మెరుగుపడలేదు. తప్పనిసరిగా కొన్ని సీట్లు కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయి. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో గెలుచుకున్న సీట్లను పరిగణన లోకి తీసుకున్నా ఆ రాష్ట్రంలో 10 వరకు లోక్‌సభ సీట్లను కోల్పోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, తెలంగాణ, అసోంలలో కొంత ప్రతికూలత అనివార్యంగా కనిపిస్తున్నది. అంటే 2019 ఫలితాలు తిరిగి పొందడం బిజెపికి సవాల్‌తో కూడుకున్న అంశమే. అందుకనే కర్నాటకలో జెడిఎస్‌ను దగ్గరకు తీసుకోవడం, ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి, టిడిపి ల మధ్య దోబూచులాడటం, తమిళనాడులో దూరమైన అన్నా డిఎంకెను తిరిగి దగ్గరకు చేర్చుకొనే ప్రయత్నం చేయడం, తెలంగాణలో కొత్త వర్గాలకు దగ్గరయ్యే ఎత్తుగడలు అనుసరించడం చేస్తున్నది. వీటన్నింటికి మించి 'ఇండియా' కూటమి ముందుగా అంచనా వేసుకున్న విధంగా 400 సీట్లలో బిజెపితో నేరుగా తలపడగలిగితే వచ్చే ఎన్నికలలో బలమైన పోటీ ఇచ్చే అవకాశం ఉంది. అందుకు వ్యక్తిగత అహంకారాలను పక్కకు నెట్టి మల్లికార్జున ఖర్గే, శరద్ పవార్ వంటి పరిణతి చెందిన నాయకుల మార్గదర్శనం అవసరం. అందుకు అవసరమైన రాజకీయ సంసిద్ధతను రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, అరవింద్ కేజ్రీవాల్ వంటి నేతలు ఏమేరకు ప్రదర్శించగలరో చూడాల్సి ఉంది.

# తెలుగు భాషకు బ్రౌన్ సేవ

పరదేశీయుడైనా, ఆంగ్ల భాష మాతృభాష అయినా, బహు భాషవేత్త అయి ఉండీ, ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగిగా భారత దేశానికి వచ్చి, విధి నిర్వహణ కోసం తెలుగు భాష నేర్చుకుని, నాటికి కరడుగట్టి, మినుకు మినుకు మంటూ, ఆరిపోవడానికి సిద్ధంగా ఉన్న తెలుగు భాష ఉద్ధరణకు బ్రౌన్ తీసుకున్న చొరవ ప్రశంసనీయం. ఆంగ్లేయులు పురాణాలను ప్రచురించడం, వ్యాఖ్యానాలు రాయించడం, తెలుగు నేర్చుకోవడం కోసం వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాయడం, ప్రచురించడం, సహస్రాధిక వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించడం, పాఠశాలలు స్థాపించి, ఉచిత విద్య నేర్చుకునే అవకాశం కల్పించడం, ప్రాచీన గ్రంథాలను అర్థం చేసుకోవడానికి ఏకంగా నిఘంటువుని అందించడం ద్వారా తెలుగు భాషా, సాహిత్య వికాసానికి బ్రౌన్ అందించిన సేవ అమోఘం, అపూర్వం, అస మానం అనితర సాధ్యం. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (నవంబర్ 10, 1798 - డిసెంబర్ 12, 1884) తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు. తొలి తెలుగు శబ్దకోశమును ఆయనే పరిష్కరించి ప్రచురించాడు. బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తారు. సి. పి. బ్రౌన్ 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించాడు. ఈయన తండ్రి డేవిడ్ బ్రౌన్ పేరొందిన క్రైస్తవ విద్వాంసుడు. తండ్రి మరణించిన తరువాత బ్రౌను కుటుంబం ఇంగ్లండు వెళ్ళిపోయింది. తండ్రి ఇచ్చిన స్ఫూర్తితో సీపీ బ్రౌన్ గ్రీక్, లాటిన్, పారశీ, సంస్కృత భాషల్లో ఆరితేరాడు, బ్రౌను అక్కడే హిందూస్థానీ భాష నేర్చుకున్నాడు. తరువాత 1817 ఆగష్టు 4 న మద్రాసులో ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా మద్రాసులో కోదండరామ పంతులు వద్ద తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదించాడు. 1820 ఆగస్టులో కడపలో డిప్యూటీ కలెక్టరుగా చేరాడు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాల్లో పని చేసినపుడు తెలుగులో మాట్లాడడం తప్పనిసరి అయింది. అయితే తెలుగు నేర్చుకోడానికి సులభమైన, శాస్త్రీయమైన విధానం లేక పోవడం వలన, పండితులు తమ తమ స్వంత పద్ధతులలో బోధిస్తూ ఉండేవారు. తెలుగేతరులకు ఈ విధంగా తెలుగు నేర్చుకోవడం ఇబ్బందిగా ఉండేది. భాష నేర్చుకోవడం లోని ఇబ్బంది, బ్రౌనును తెలుగు భాషా పరిశోధనకై పురికొల్పింది. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, ప్రజలందరికీ అర్థమయ్యేలా పరిష్కరించి, ప్రచురించడం, భాషకు ఓ వ్యాకరణం, ఓ నిఘంటువు, ఏర్పడడానికి దారితీసింది. మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునెల్వేలి మొదలైన చోట్ల పనిచేసి, 1826లో మళ్ళీ కడపకు తిరిగి వచ్చి అక్కడే స్థిర నివాస మేర్పరచు కొన్నాడు. కడపలోను, మచిలీపట్నంలోను కూడా పాఠశాలలు పెట్టి ఉచితంగా చదువు చెప్పించాడు. విద్యార్థులకు ఉచితంగా భోజన వసతి కూడా కల్పించాడు. 1834లో ఉద్యోగం నుండి తొలగించడంతో ఇంగ్లండు వెళ్ళిపోయి, తిరిగి 1837లో కంపెనీలో పర్షియను అనువాదకుడిగా భారత దేశానికి వచ్చాడు. 1827 నాటికే, బ్రౌన్ 'ఆంధ్ర గీర్వాణ ఛందము' అనే పుస్తకం రాసినప్పటికీ, ఆయనకి మంచి గుర్తింపు తెచ్చిన పుస్తకం 1829 నాటి 'వేమన శతకం'. అప్పటికి బ్రౌన్ అయిదేళ్లుగా వేమన సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ ఉన్నారు. ఇందులో దాదాపు 700 పద్యాలకు ఆంగ్లాను వాదాలతో పాటు విస్తృతమయిన పదకోశం కూడా సమకూర్చారు. మరో పదేళ్ల తర్వాత, 1164 పద్యాల వరకు విస్తరింపచేసి, తిరిగి 'వేమన శతకం' అచ్చువేశాడు. పదవీ విరమణ తరువాత 1854లో లండన్‌లో స్థిరపడి, 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసరుగా నియమితుడైనాడు. బ్రౌన్ కొలువులో తొలి తెలుగు కథకుడు తాతాచారి అనే పేరుతో ప్రాచుర్యం పొందిన నేలటూరు వేంకటాచలం. తాతాచారి చెప్పిన కథలను విన్న సి. పి. బ్రౌన్ అందులోంచి 24 కథలను, దానితోపాటు శ్రీకృష్ణమాచారి చెప్పిన రెండు కథలను కలిపి 1855లో పుస్తకంగా ముద్రించారు. 1916లో 'తాతాచారి కథలు ' గిడుగు వేంకట అప్పారావు సంపాదకత్వంలో ద్వితీయ ముద్రణ పొందాయి. 1951లో వావిళ్ల వారి తృతీయ ముద్రణ, 1974లో బంగోరె సంపాదకుడిగా చతుర్థ ముద్రణ పొందాయి. 1848లో చెన్నపట్నం వెళ్లి బ్రౌను కొలువులో ఏడేళ్ళ పల్నాటి వీర చరితం, వసు చరిత్ర మొదలైన గ్రంథా ల పరిష్కార కృషిలో ఆయనకు సాయపడ్డారు. తాతాచార్యులు కావ్య తర్క వ్యాకరణముల యందు ప్రవీణత గలవాడు. తాతాచారి కథలు నీతి బోధకాలే కాక, ఆనాటి సామాజిక స్థితికి దర్పణంగాను ఉన్నాయి. అందులోని శైలి శుద్ధ వ్యావహారికం అయిన కారణంగా పండిత శైలికి దూరంగా ఉందనే బ్రౌన్ ప్రశంసకు యోగ్యమైంది. బ్రౌన్ వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించాడు. 1829లో 693 పద్యాలు, 1839లో 1164 పద్యాలు ప్రచురించాడు. 1841లో ''నలచరిత్ర''ను ప్రచురించాడు.''ఆంధ్ర మహాభారతము'', "శ్రీమద్భాగవతము" లను ప్రచురించాడు. తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాసాడు. 1840లో వ్యాకరణాన్ని ప్రచురించాడు. లండన్‌లోని "ఇండియాహౌస్ లైబ్రరీ"లో పడి ఉన్న 2106 దక్షిణభారత భాషల గ్రంథాలను మద్రాసు తెప్పించాడు. "హరిశ్చంద్రుని కష్టాలు" గౌరన మంత్రిచే వ్యాఖ్యానం వ్రాయించి 1842లో ప్రచురించాడు. 1844లో "వసుచరిత్ర"', 1851లో "మనుచరిత్ర" ప్రచురించాడు. జూలూరి అప్పయ్య శాస్త్రి చేత వీటికి వ్యాఖ్యానాలు రాయించాడు. 1852లో "పలనాటి వీరచరిత్ర" ప్రచురించాడు. పందొమ్మిదో శతాబ్ది తొలి చివర్లో తాను తెలుగు సాహిత్యంలో కృషి మొదలుపెట్టే నాటికి నెలకొని వుండిన స్థితిగతులను గురించి బ్రౌన్ స్ఫుటమయిన మాటల్లో అభివర్ణించాడు. 'అప్పటికి తెలుగు సాహిత్యం కొనప్రాణంతో కొట్టుకులా డుతోంది. 1825 నాటికి ప్రమిదలో దీపం కొడిగట్టి పోతోంది. తెలుగు సాహిత్యం దాదాపు అంతరించి పోతూ ఉండడం నా కళ్లబడింది. నేను 30 ఏళ్లు కృషి చేసి, దాన్ని పునఃప్రతిష్ట చేశాన'న్నాడు బ్రౌన్. తెలుగు భాషాభివృద్ధికి ఇతోధిక సేవలు అందించి, మరచిపోలేని కృషి సల్పిన బ్రౌన్ 1884 డిసెంబర్ 12 న తన స్వగృహము 22 కిల్డారే గార్డెన్స్, వెస్ట్‌బార్న్ గ్రోవ్, లండన్లో అవివాహితుని గానే బ్రౌన్ మరణించాడు. ఆయనను కెన్సెల్ గ్రీన్ శ్మశానంలో సమాధి చేశారు.

# ఆంధ్ర భాషా జాన్‌సన్

కొక్కొండ వెంకటరత్నం పంతులు (మార్చి 14, 1842 - డిసెంబరు 14, 1915) కవి, నాటక రచయిత, పత్రికా సంపాదకులు, ఉపాధ్యా యులు, సంగీతజ్ఞులు. గ్రాంధికమే మాట్లాడేవారు. "మహా మహో పాధ్యాయ" బిరుదు పొందిన ఆధునికాంధ్రులలో రెండవ వ్యక్తిగా ఘనత వహించారు. "ఆంధ్రభాషా జాన్‌సన్" అనే గౌరవం కూడా పొందారు. ఆంధ్ర వాజ్మయంలో నవ యుగ ప్రవర్తక త్రయం (చిన్నయ సూరి, వెంకట రత్నము, వీరేశ లింగము) లో కొక్కొండ మధ్యమ స్థానాన్ని ఆక్రమించారు. ఇరవై రెండు సంవత్సరాలు మద్రా సు రాజధాని కళాశాలలో, ఎనిమిది సంవత్సరాలు రాజమండ్రి కళా శాలలో తెలుగు పండితులుగా పనిచేసారు. అయన 1871 లో 'ఆంధ్రభాషా సంజీవిని'అనే పత్రికను స్థాపించి 20 సంవత్సరాలు నడి పారు. చెన్నైలో ఆంధ్రులచే నడుప బడిన పత్రికలో అదే మొదటిది పత్రిక. ఆ తర్వాత 'హాస్యవర్ధని' అనే పత్రికను నడిపారు. హిందూ శ్రేయోభివర్ధనీ సభను స్థాపించి, ఆంధ్ర భాషలో వక్తృత్వం, ఉప న్యాస పద్ధతి నెలకొల్పి వాటిద్వారా ఆర్యమత ప్రచారం చేశారు. శ్రవ్యకావ్యాలను, 5 రూపకాలను, అజామీళోపాఖ్యానం అనే యక్ష గానమును రచించారు. ఆయన అనువదించిన ఐదు రూపకాలలో నరకాసుర విజయ వ్యాయోగం (1872), ధనుంజయ విజయ వ్యాయోగం (1894), ఆంధ్ర పసన్న రాఘవం (1897) కేవలం మూడు మాత్రమే ముద్రించ బడ్డాయి. 'పౌండరీకం' అనే భాణము, శ్రీమతి బాధవం అనే నాటకం ముద్రితం కాలేదు. సంస్కృత నాటకాలను అనువదించడంలో పద్యానికి పద్యం, గద్యానికి గద్యం వరుసగా వ్రాసే పద్ధతిని ఆయనే ఏర్పరచారు. ఈ పద్ధతి నేటికీ అవలంభించ బడుతోంది. నరకాసుర విజయ వ్యాయోగం రెండవ సంస్కృతాం ధ్రనువాదమైనా, లభ్యమైన వాటిలో నరకాసుర విజయ వ్యాయోగమే మొదటి సంస్కృతాంధ్రానువాదంగా పేర్కొన బడుతుంది. ఆయన 1843 మార్చి 24న నర సింగరావు పంతులు, రామాంబ దంపతులకు వినుకొండలో జన్మిం చారు. తండ్రి 1845లో మరణిం చగా, వెంకటరత్నం సంస్కృతాంధ్ర గ్రంథములు ఇంటి వద్దనే చదువుతూ ఇంగ్లీషు పాఠశాలలో చదివారు. 1855లో మేనరిక వివాహం జరిగింది. 15వ ఏటనే గుంటూరు కలెక్టరు కచ్చేరీలో గుమాస్తాగా ఉద్యోగంలో చేరారు. 1856లో మొదటిసారి చెన్న పట్టణం వెళ్ళారు. 1856 కంపెనీ సర్కారు సర్వే పార్టీలో ఉద్యోగానికి దరఖాస్తు చేయగా సేలంలోని సర్వే పార్టీలో ఉద్యోగం వచ్చింది. తరువాత కోయం బత్తూరు దగ్గరలోని పాల్ఘాట్ వెళ్లి అక్కడ తెలుగు పాఠశాల పెట్టారు. అందులో కన్నడం, తమిళం కూడా బోధించేవారు. కోయంబత్తూరులో నారాయణ అయ్యర్ వారి వద్ద సంగీతం నేర్చుకున్నారు. 1864లో ఉడుపి యాత్రలో తల్లి మరణిం చింది. 1863లో సర్వే పార్టీ మూసి వేసిన తరువాత 1866లో చెన్న పట్టణం రెవెన్యూ బోర్డులో ఉద్యోగం చేశారు. 1870లో చెన్న పట్టణంలో హిందూ ప్రొప్రయటరీ స్కూలులో తెలుగు పండితులుగా చేరారు. 1870 సంవత్సరములో "హిందూ శ్రేయోభి వర్ధనీ సమాజం"ను స్థాపించి దానిలో విద్యార్థులను, ఉ పాధ్యాయులను, ఉద్యోగస్తులను సమావేశ పరచి ఒకొక్కసారి ఒకొక్క విషయంపై ఉపన్యాసం చేసేవారు. 1871లో "ఆంధ్ర భాషాసంజీవని" పత్రిక స్థాపించారు. అందులో పత్రికా లక్షణాల గురించి, పత్రికా సంపాదకుల లక్షణాల గురించి పద్యాలు వ్రాసేవారు. ఆ పత్రికలో ఇంగ్లీషు పత్రికల లాగా సంపాద కీయాలు ప్రారంభించారు. 1871 నుండి 1883 వరకూ, తరువాత మళ్ళీ 1892 నుడీ 1900 వరకూ ఆ పత్రిక నడిచింది. బందరు నుండి ప్రచురించ బడే "పురుషార్థ ప్రదా యిని" పత్రిక 1872 జూలై సంకలనంలో కొక్కొండ స్థాపించిన ఆంధ్ర భాషా సంజీవని గూర్చి ప్రశంసిస్తూ ఇంగ్లీషులోను తెలుగు లోనూ సమీక్షలు రాశారు. పత్రికలో ప్రచురించ బడిన ముఖ్య విషయాలను ఇంగ్లీషు ప్రభుత్వ ట్రాన్సులేటర్ లెఫ్టనెన్టు కర్నల్ లేన్ దొర ఇంగ్లీషులోకి తర్జుమా చేసి ప్రతినెలా మద్రాసు ప్రభుత్వానికి నివేదికలు పంపించే వారు. 1874 నవంబరులో ఆంధ్రభాషా సంజీవని పత్రికలో "సంజీవిని సమా చారమ"నే పేరుతో దేశ పరిపాలన వ్యవహారాల గురించి 16 ప్రశ్నలు రాశారు. ఈ ప్రశ్నలు తమ పాఠకులు చదివి తమ అభిప్రా యాలను కారణాలు ఉ దాహరణలు వ్రాసి పంపమని పత్రికాధిపతి కోరారు. ఆ 16 ప్రశ్నలనూ గూడా ప్రభుత్వ ట్రాన్సులేటర్ కర్నల్ లేన్ దొర ఇంగ్లీషులోకి తర్జుమా చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ 16 ప్రశ్నలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య చరిత్ర 1874 నవంబర్ మొదటి సంకలనములో 58వ చారిత్రక పఠముగా ఉంది. ఆంధ్రభాషా సంజీవిని గూర్చి తిరుమల రామచంద్ర వ్యాసం 1986లో వ్యాసం రాశారు. 1874 అక్టోబరులో స్థాపించిన కందుకూరి వీరేశలింగం వివేకవర్ధని పత్రిక ఆంధ్ర భాషా సంజీవనికి పోటీ పత్రికగా ఉ ండేది. 1871లో కందుకూరి వీరేశలింగం, కొక్కొండ వెంకటరత్నంను ప్రశంసిస్తూ వ్రాసిన లేఖ 1951, జూలై నెల భారతి ప్రచురణలో నిడదవోలు వెంకటరావు ప్రచురించారు. కానీ 1874 నుంచీ వివేక వర్ధనిలో కందుకూరి వీరేశలింగం కొక్కొండ సంజీవని పత్రికపై విమర్శలు ప్రచురించటం ప్రారంభించారు. 1875లో వెంకటరత్నం "హాస్య వర్ధని" స్థాపించారు. 1876లో కందుకూరి వీరేశలింగం "హాస్య సంజీవని" ప్రచురణ ప్రారంభిం చారు. ఆవిధంగా కొక్కొండ, కందు కూరిల మధ్య వ్యంగ్య వాదోప వాదాలు కొనసాగుతూ వుండేవి. 1877లో కొక్కొటండ వెంకటరత్నం మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో తెలుగు పండితుడిగా నియమింప బడ్డారు. 1890లో ప్రెసిడెన్సీ కాలేజీలో కొక్కొండ ఆంధ్రభాషా వర్ధని స్థాపించారు. బ్రిటిష్ ప్రభుత్వం కేవలం సంస్కృత పండితులకే ఇచ్చే "మహా మహోపాధ్యాయ" బిరుదును 1907లో కొక్కొండ వెంకటరత్నం అందుకున్నారు. ఆ బిరుదు అందుకున్న "ప్రప్రథమ ఆంధ్ర పండితుడు" ఆయనే. రాజ మండ్రిలో జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సమావేశాలలో 1912 ఏప్రిల్ 23వ తేదీన, 1913 ఏప్రిల్ 22 తేదీన జరిగిన సమావేశాలకు కొక్కొండ వెంకట రత్నం అధ్యక్షత వహించారు. ఆయన రచించిన మహాశ్వేత (1867) తెలుగులో తొలి నవలగా కొంతమంది భావి స్తున్నారు. కొక్కొండ 1915, డిసెంబర్ 14వ తేదీన మరణించారు.




# ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం

తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం ఆయన. తెలంగాణ కోసం నెహ్రూతో సైతం ఢీకొనడానికి వెనుకాడనని ప్రాంతీయ అభిమాని. పదవీ త్యాగానికి వెన్ను చూపని త్యాగ శీలి. చేయాలను కున్నది ఎన్ని అడ్డకుం లెదురైనా చేసిన ధీశాలి. నిజాం వ్యతిరేక పాలనకు వ్యతి రేకంగా పోరాడి జైలుకు కూడా వెళ్ళిన పోరాట యోధుడు. 1950లోనే ఆయన తెలంగాణ వాదం వినిపించారు. నిజాం పాలన, ఆ తర్వాత మిలిటరీ గవర్నర్ పాలన, వెల్లోడి పాలనలో మహా రాష్ట్రులదే పైచేయి ఉండటాన్ని ఆయన నిరసించారు. దీన్ని నిరసిస్తూ హైదరాబాద్‌లో ఒక బహిరంగ సభ కూడా పెట్టారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బూర్గులను నిలిపి గెలిపించింది కూడా ఆయనే. ఆయనే కొండా వెంకట రంగారెడ్డి. ఆంధ్ర ప్రదేశ్ మంత్రిగా, ఉప ముఖ్య మంత్రిగా, ప్రముఖ న్యాయవాదిగా, పలు సంస్థల వ్యవస్థాపక బాధ్యు నిగా ఆయన బహుముఖ సేవలు అందించిన నేతగా చరిత్రలో నిలిచి పోయారు. కొండా వెంకట రంగారెడ్డి (డిసెంబరు 12, 1890 – జూలై 24, 1970) స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలితరం రాజకీయ నాయకులు. ఆయన పేరు మీదుగానే రంగారెడ్డి జిల్లాకు ఆ పేరు వచ్చింది. రంగారెడ్డి ప్రస్తుత రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం లోని మొయినాబాదు మండలం, పెద్ద మంగళారం గ్రామంలో 1890, డిసెంబరు 12 న జన్మించారు. 1959 నుండి 1962 వరకు దామోదరం సంజీవయ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. రంగారెడ్డి, నీలం సంజీవరెడ్డి మంత్రివర్గములో కూడా మంత్రి పదవి నిర్వహించారు. అయన నైజాం శాసనసభలో, హైదరాబాదు రాష్ట్ర శాసనసభలోనూ, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ప్రాతినిధ్యం వహించారు. 1936లో ఆయన శాసనసభకు ఎన్నిక కావడంతో ప్రజలకు సేవ చేసే అవకాశం కలిగింది. సభలో 24 శాసనాలను, కొన్ని సవరణలు ప్రవేశ పెట్టారు. అందులో స్త్రీలకు వారసత్వపు హక్కు కలిగజేయడం, వర్ణాంతర వివాహం చేసుకుంటే వారి సంతానం సక్రమ సంతానమని నిరూపణ, బాల్య వివాహ వ్యవస్థ నిర్మూలన, అస్పృశ్యతా నివారణ, జాగీర్ల రద్దు, ఉద్యోగాల నియామ కానికి పబ్లిక్ సర్వీసు కమిషన్ ఏర్పాటును తన రెండేళ్ల పదవి కాలంలో చేయగలిగారు. కేవీ రంగారెడ్డి పూర్తి పేరు కొండా వెంకట రంగారెడ్డి. ఆయన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల తాలుకాలోని పెద్ద మంగళారంలో 1890 డిసెం బరు 12న కొండా చెన్నారెడ్డి, బుచ్చ మ్మ దంపతులకు జన్మించారు. ఉన్నత విద్యను అభ్యసించారు. కేవీ రంగారెడ్డి మనస్సు ఎప్పుడూ అనాధరణకు గురైన స్త్రీల దుర్గతి పైన, దళితుల, పేదల ఆర్థిక దుస్థితి పైన ఉండేది. దీన్ని ఎలాగైనా రూపు మాపాలని అనుకునేవారు. స్త్రీ తన భర్త చనిపోగానే ఎలాంటి ఆస్తి లేకుండా నిరాధరణకు గురయ్యేది. అలాగే నిమ్న జాతుల వారు కూడా నిరాధరణకు గురయ్యేవారు. జాగీరు దారులకు, పేద రైతులక మధ్య వివాదాలు వచ్చినపుడు పేదల పక్షాన నిలిచేవారు. పేదల పక్షాన ఉచితంగా వాదించేవారు. రంగారెడ్డి ఆంధ్ర మహాసభ కార్య క్రమాలలో చురుకుగా పాల్గొని మహబూబ్ నగర్ జిల్లా షాద్‌నగర్లో జరిగిన ఐదవ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. హైదరాబాద్‌లో అనేక సాంఘిక, సాంస్కృతిక సేవాసంస్థల ఆవిర్భావంలో ప్రధాన పాత్ర పోషించారు. 1940 వరకు జిల్లా కోర్టు, హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. 1943లో జరిగిన ఏడవ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. అంతేకాదు సాహిత్యా భివృద్ధి కోసం1943లో ఆవిర్భ వించిన ఆంధ్ర సారస్వత పరిషత్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనే వారు. శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయం, శ్రీవేమన భాషా నిలయం స్థాపనకు తోడ్పడ్డారు. హిందీ ప్రచార సభకు, గోలకొండ పత్రికకు, రయ్యత్ పత్రికకు చేయూత నందించారు. నిజాం సంస్థానం భారత్‌లో విలీనం అయిన తర్వాత బూర్గుల మంత్రి వర్గంలో రెవెన్యూ, ఎక్సైజ్, కస్టమ్స్ తదితర శాఖలను నిర్వహించారు. నాటి ముఖ్యమంత్రి బూర్గులను ఏ కారణం లేకుండానే ముఖ్య మంత్రిగా రాజీనామా చేయాలని కోరినపుడు ఆ నిర్ణయాన్ని కేవీ తీవ్రంగా వ్యతిరేకించారు. అంతే కాకుండా మేం మళ్లీ బూర్గులనే సీఎంగా ఎన్నుకుంటే మీరేం చేస్తారని నిలదీసిన ధీరుడు. 1956లో ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత కూడా నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గంలో హోం శాఖ, రెవెన్యూ శాఖలను నిర్వహించారు. 1960లో నీలం సంజీవరెడ్డి అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా వెళ్లగా ఇక్కడ ముఖ్యమంత్రి పదవిని దామోదరం సంజీవయ్యను వరించింది. ఆయన కాలంలో రంగారెడ్డి ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన మర్రి చెన్నారెడ్డి ఆయన మేనల్లుడు. ఏనాడు ఏ విషయంలోనూ రాజీపడని మనస్తత్వం కొండాది. సంస్థానంలో మహారాష్ట్రులకు వ్యతిరేకంగా కాంగ్రెస్‌ను పెట్టినా, తెలంగాణ ప్రాంతం నుంచే ముఖ్య మంత్రిని ఎంపిక చేయించినా, విశాలాంధ్రకు వ్యతిరేకత వ్యక్తం చేసినా అన్ని సదరు అదరక బెదరక చేసేవారు. చాలా వరకు పేదలకు ఉచితంగా పనులు చేసి పెట్టేవారు. విద్యార్థి దశలో తాను ఎదుర్కొన్న కష్టాలను పేద విద్యార్థులెవరూ ఎదుర్కొన కూడదనే ఉద్దేశంతో రెడ్డి హాస్టల్ కట్టించారు. బాలుర పాఠశాల, ఆంధ్రసరస్వతి, బాలికల పాఠశాల, రెడ్డి బాలికల హాస్టల్, ఆంధ్ర విద్యాలయం మొదలైన వాటిని కట్టించారు. 1970, జూలై 24 న రంగారెడ్డి మరణించారు. ఆయన స్మృత్యర్థం 1978, ఆగస్టు 15న హైదరాబాదు జిల్లాను విభజించి నూతనంగా ఏర్పడిన జిల్లాకు రంగారెడ్డి జిల్లా అని పేరుపెట్టారు.



## మాతృ భాషలో నైపుణ్యం భారతీయ భాషలలోని ఔన్నత్యాన్ని గుర్తించి గౌరవించడం నేర్చుకోవాలి



సామర్లకోట, డిసెంబర్ 12(జిఎన్ఎస్): విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరూ మాతృ భాషలో నైపుణ్యం సాధించడం తో పాటు భారతీయ భాషలలోని ఔన్నత్యాన్ని గుర్తించి గౌరవించడం నేర్చుకోవాలని, తద్వారా భాషా సమైక్యత, దేశ సమగ్రత వీలవుతుందని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ అన్నారు. సోమవారం ఉదయం ప్రసిద్ధ జాతీయ కవి సుబ్రహ్మణ్య భారతి జయంతి సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో భాష ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్య భారతి దేశానికి సాహిత్యానికి చేసిన కృషి, ఆయన రచనలు గురించి వివరించారు. విద్యార్థుల చే తమిళం, ఒరియా, హిందీ, తెలుగు, మలయాళం, కన్నడ తదితర పదాలను, సామెతలను చదివించారు. 22 జాతీయ భాషల ప్రదర్శన చేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో భాషా ఉపాధ్యాయులు బి శ్రీ లక్ష్మి, పిఎస్ లక్ష్మి, జి బేబీ రాణి, కే శ్రీనివాస్, వి రాజు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చాం...పట్టాలు ఇస్తున్నాం..

## సూర్యారావుపేటలో 819 పట్టాలు పంపిణీ చేసాం... కురసాల



కాకినాడ రూరల్, డిసెంబర్ 12: ఎన్నో ఏళ్లుగా బురద కరెంటు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మత్స్యకారుల పాకలను తొలగించి క్రమబద్ధీకర ప్రకారం వారందరికీ ప్రభుత్వ పరంగా పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఆనాడు పాకలు తొలగించింది మేమే ఈనాడు పట్టాలి ఇస్తున్నది మేమే అంటూ సూర్యాపేట ప్రజలను ఉద్దేశించి కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. సోమవారం నాడు కాకినాడ రూరల్ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్టీఆర్ సమావేశ మందిరం నందు సూర్యారావుపేట ప్రజలకు పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా డిఎల్డిఓ పాఠంశెట్టి నారాయణమూర్తి ముఖ్య అతిథులుగా కురసాల కన్నబాబు పాల్గొని మాట్లాడుతూ సూర్యారావుపేట గ్రామంలో ఎన్నో ఏళ్లుగా లోతట్టు ప్రాంతంలో ఉండడం వల్ల ఆ పాకలను తొలగించి గ్రావెల్ తో పూడ్చి కొత్తగా సుమారు 210 మందికి పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పాకలు తొలగించినప్పుడు అనేక శాపనార్థాలు గగ్గోలు పెట్టడం జరిగిందని, వాటన్నిటిని అధిగమించి నేడు పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గడిచిన రెండేళ్లలో ఆ స్థలం గుండా హైవే రోడ్డు వెళ్లడంతో కొంత జాప్యం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం హైవే ప్రక్కన ఇళ్లస్థలాలు ఇవ్వొద్దంటూ ఆదేశాలు ఉన్నప్పటికీ వాటన్నిటిని అధిగమించి పేద ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వం వైయస్సార్ అని కన్నబాబు పేర్కొన్నారు. రెండేళ్ల పాటు హైవే అథారిటీ వారు డిజైన్ కాపీ ఇవ్వలేదని అయినా కూడా వదలకుండా పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పనిమంతుల పార్టీ అని గాలి కబుర్లు చెప్పే పార్టీ కాదని కన్నబాబు పేర్కొన్నారు. మా రోజుల్లో ఎంతమందికైతే పాకలు తొలగించడం జరిగిందో వారందరికీ అక్కడే పట్టాలు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. స్థలం ఇచ్చాం.... భవిష్యత్తుకు పునాదిగా ఉంటుందన్నారు. హైవే రోడ్డు ప్రక్కన స్థలాలు కావడంతో అత్యంత ఖరీదుగా ఉంటాయని ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మాణం చేపట్టుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలందరికీ నవరత్నాల్లో భాగంగా ఇల్లు స్థలాలు, ఇల్లు నిర్మాణం కోసం కోసం సొమ్ములు కేటాయించడం జరుగుతుందన్నారు. ఆ స్థలాల్లో ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మానాలు చేపట్టు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నులుకుర్తి రామకృష్ణ (కిట్టు), మార్కెట్ కమిటీ చైర్మన్ గీసాల శ్రీను, నేమాం సర్పంచ్ రాందేవ్ సూర్యప్రకాశరావు (చిన్న), సూరాడ రాజు, ఎండిఓ కే స్వప్న, ఎమ్మార్వో మురార్జీ, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం

# ఎర్ర జామ పండు తింటున్నారా..!



మనం తినే ఆహారాల్లో జామ పండు కూడా ఒకటి. జామ కాయలు అన్ని సీజన్ లలో కూడా విరివిగా లభ్యమవుతాయి. పేదోడి యాపిల్ గా జామ పండుకు పేరుంది. యాపిల్ లో ఎలాంటి పోషకాలు ఉంటాయో..జామ కాయలో కూడా అలాంటి పోషకాలే ఉ ంటాయి. అయితే యాపిల్ ఖరీదు ఎక్కువ. కానీ జామ కాయలు మాత్రం కాస్త చవగా లభ్యమవుతాయి. అందుకే యాపిల్ తినలేని వారు.. జామ కాయను తింటే సరి పోతుంది. అయితే ఈ జామ కాయల్లో రెండు రకాలు ఉంటాయి. ఒక తెల్ల జామ, రెండోది ఎర్ర జామ. తెల్ల జామ కంటే ఎర్ర జామ కాయలు తింటేనే ఆరోగ్యానికి మరింత మంచిదని నిపుణులు చెబుతున్నారు. మరి ఆ ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.ప్రతి రోజూ ఎర్ర జామ పండ్లను తినడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. తెల్ల జామతో పోలిస్తే.. ఎర్ర జామ కాయలో పోషకాలు అనేవి అధికంగా ఉంటాయి. ముఖ్యంగా చలి కాలం, వర్షా కాలంలో ఎర్ర జామ తింటే సీజనల్ వ్యాధులు దరి చేరకుండా ఉంటాయి. శరీరాన్ని బలంగా, దృఢంగా మారుస్తుంది. చర్మంపై మచ్చలు, ముడతలు రాకుండా చూస్తుంది. క్రమం తప్పకుండా జామ పండు తింటే చర్మ సమస్యలు దూరం అవుతాయి. చర్మాన్ని కాంతివంతంగా చూస్తుంది. తెల్ల జామతో పోలిస్తే ఎర్ర జామలో రోగ నిరోధక శక్తి అనేది ఎక్కువగా ఉంటుంది. ఎర్ర జామలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కాబట్టి వ్యాధులు దరి చేరకుండా చూస్తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు దరి చేరకుండా రక్షణగా నిలుస్తుంది.జామ కాయ నేచురల్ గా స్వీట్ నెర్ కాబట్టి.. డయాబెటీస్ ఉన్న వారు ఈ పండును ఎలాంటి సందేహం లేకుండా తినొచ్చు. అయితే మితంగా తీసుకోవాలి. ఇది తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఎర్ర జామలో ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీంతో ఐరన్ లోపం తలెత్తదు. అంతే కాకుండా రక్త హీనత సమస్య అదుపులోకి వస్తుంది. అలాగే ఎర్ర జామ తినడం వల్ల ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది.

# టమోటా రసం అద్భుతాలు..?



ప్రతి రోజు మనకు ముఖ్యమైన రోజు. కాబట్టి, రోజూ మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే మీరు తినే ఆహారంతో ఆరోగ్యకరమైన మార్పు చేసుకోవాలి. ఎందుకంటే మీరు తినే ప్రతి ఆహారం మీ ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. చాలా మంది ఆరోగ్య ఔత్సాహికులు తమ ఉదయాన్నే ఖాళీ కడుపుతో టమోటా రసంతో ప్రారంభిస్తారు. రుచికి మించి, ఈ అభ్యాసం మొత్తం శ్రేయస్సుకు దోహదపడే లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. టమోటాలు చర్మం మరియు శారీరక ఆరోగ్యానికి వివిధ ప్రయోజనాలను అందిస్తాయి. ఖాళీ కడుపుతో టొమాటో జ్యూస్ తాగడం ఎందుకు మంచిదో ఇక్కడ కొన్ని కారణాలు ఉన్నాయి. ఈ ఉదయం అలవాటును పోషకవైన మరియు ప్రేరేపించే దినచర్యగా మార్చుకోండి. ఖాళీ కడుపుతో టొమాటో జ్యూస్ తీసుకోవడం వల్ల అవసరమైన పోషకాల శోషణ పెరుగుతుంది. మరే ఇతర ఆహారాన్ని తినకుండా టమోటా రసం తాగడం వల్ల శరీరం విటమిన్ సి, పొటాషియం మరియు యాంటీఆక్సిడెంట్‌లతో సహా టమోటాలలో విటమిన్లు మరియు ఖనిజాల సమృద్ధిని సమర్థవంతంగా సమీకరించడానికి అనుమతిస్తుంది.టమోటాలు ఆమ్ల రుచిని కలిగి ఉన్నప్పటికీ, అవి శరీరంపై ఆల్కలీన్ ప్రభావాన్ని కలిగి ఉంటాయి. టమోటా రసంతో మీ రోజును ప్రారంభించడం వల్ల శరీరం యొక్క స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది మరియు శరీర వ్యవస్థల సరైన పనితీరుకు మద్దతు ఇచ్చే ఆల్కలీన్ వాతావరణాన్ని సృష్టిస్తుంది. టొమాటో జ్యూస్ సహజమైన డిటాక్సిఫైయర్ మరియు శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో దీన్ని తీసుకోవడం వల్ల నిర్విషీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది, జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది మరియు ఆరోగ్యకరమైన ప్రేగులను ప్రోత్సహిస్తుంది. అందువలన, మీరు ఆరోగ్యకరమైన ప్రేగు కదలికను కలిగి ఉంటారు. టొమాటోలో జీర్ణ ఎంజైమ్‌లు మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటాయి, టమోటా రసం జీర్ణవ్యవస్థకు అద్భుతమైన టానిక్‌గా మారుతుంది. ఖాళీ కడుపుతో దీన్ని తాగడం వల్ల ప్రేగు కదలికలు క్రమబద్ధీకరించబడతాయి, మలబద్ధకం నివారించబడుతుంది మరియు రోజంతా సాఫీగా జీర్ణ ప్రక్రియను ప్రోత్సహిస్తుంది. బరువు నియంత్రణ ప్రయాణంలో ఉన్నవారు, ఖాళీ కడుపుతో టమోటా రసం తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

# దానిమ్మ పండు ప్రయోజనాలు..!



మనిషి ఆరోగ్యంగా ఉండాలి అంతే సరైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలి. వాటితోపాటు తాజా ఆకుకూరలు, కాయగూరలు పండ్లు తీసుకుంటూ ఉండాలి. పండ్లు ఆరోగ్యానికి ఎంతో మంచి చేస్తాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. వీటిలో ముఖ్యంగా దానిమ్మ పండు వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. దానిమ్మ పండు ఆరోగ్యానికి గొప్ప ఔషధంగా పనిచేస్తుంది. దానిమ్మ గింజలలో ఉండే ఫైట్ కెమికల్స్, అంద్ ఇంఫ్లమెంటరీ, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు లాంటివి పుష్కలంగా ఉంటాయి. ఈ పండు రోగ నిరోధక శక్తిని పెంచడంలో గొప్పగా ఉపయోగపడుతుంది. మరి ఈ దానిమ్మ పండు తీసుకోవడం వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. నిత్యం ఆహారంలో దానిమ్మని తీసుకోవడం వలన బ్లడ్ షుగర్, బ్లడ్ ప్రెషర్, రోగనిరోధక శక్తి, అధిక దాహం కడుపులో మంట, జీర్ణక్రియ జ్ఞాపకశక్తికి సంబంధించిన ఇబ్బందుల నుంచి బయటపడవచ్చు. అలాగే ఇది పురుషులలోని స్పెర్మ్ కౌంట్ వీర్యం నాణ్యతను కూడా మెరుగుపరుస్తూ ఉంటుంది. అలాగే షుగర్ వ్యాధిగ్రస్తులు దానిమ్మని తీసుకోవడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుంది. దానిమ్మ జ్యూస్ తాగడం వలన జ్ఞాపకశక్తి పెరుగుతుంది. దానిమ్మ పండులో ఫైబర్ లాంటి పోషకాలు ఉండటం వలన జీర్ణశక్తిని బాగా పెంచుతాయి దానిమ్మ పండు మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. రోజుకు ఒక గ్లాసు దానిమ్మ రసం తీసుకుంటే హృదయ సంబంధిత వ్యాధులు దరిచేరవు. అలాగే గర్భిణీలు తప్పకుండా దానిమ్మను ఆహారంలో తీసుకోవాలి. దాని వలన గర్భస్థ శిశువు బాగా ఎదుగుతారు. దీనిలో ఉండే పొటాషియం, రక్తపోటును కంట్రోల్ చేస్తుంది. దానిమ్మ పండులో ఉండే పోషక విలువలు కొలెస్ట్రాల్ని తగ్గిస్తాయి. దాంతో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీని మూలంగా గుండెపోటు వచ్చే అవకాశం ఉండదు. ఈ పండు కేవలం ఆరోగ్యానికే కాకుండా అందానికి కూడా చాలా సహాయపడుతుంది. దానిమ్మ రసంలో ఒక స్పూన్ పంచదార ఒక స్పూన్ తేనె వేసిన తర్వాత ముఖానికి అప్లై చేసుకుంటే చర్మం మృదువుగా తయారవుతుంది.

## ఉమ్మడివరం గ్రామ సర్పంచ్ వీరగంధం ఆనంద్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతు కార్యక్రమం



వినుకొండ, డిసెంబర్ 12 : వినుకొండ పట్టణం నుండి అద్దంకి వెళ్ళు రోడ్డు మార్గం గత కొంతకాలంగా భారీ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారడంతో ఉమ్మడివరం గ్రామ సర్పంచ్ వీరగంధం ఆనంద్ వారి సొంత ఖర్చులతో భారీ గుంతలను పూడ్చివేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినుకొండ నుండి అద్దంకి వెళ్లే ఈ రహదారి భారీ గుంతలు ఏర్పడి వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. పలువురు ఈ రహదారిలో ప్రయాణించి ప్రమాదాలు జరిగి మరణించిన వారు కొందరైతే, క్షతగాత్రులుగా మిగిలిన వారు మరికొందరు సమస్యను ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేసినా ఏమాత్రం స్పందన లేకపోవడంతో ఆయా గ్రామ ప్రజలే తమ సొంత నిధులతో ప్రభుత్వ రహదారిని మరమ్మతులు చేసుకుంటున్నారు. పాలకులు కేవలం ఓట్ల కోసం ఫీట్లు చేయడం మానేసి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే బాగుంటుందని అన్నారు. దాదాపు 15గ్రామాల ప్రజలు, వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారి గత నాలుగు సంవత్సరాలుగా అధ్వానంగా ఉన్నా పాలకులు పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరగంధం ఆనంద్ తన సొంత ఖర్చుతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

## గడప గడపకు ఇస్తున్న రేషన్ బియ్యం అందక అవస్తలు పడుతున్న అల్లిపాలేం చెంచు గిరిజనులు



యర్రగొండపాలెం, డిసెంబర్ 12 : నియోజక వర్గంలోని గంజివారిపల్లి పంచాయితీలోని అల్లిపాలెం చెంచుగూడెంనకు ప్రభుత్వము వారు గడప గడపకు ఇస్తున్న రేషన్ బియ్యం అందక నానా ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ షాప్ నంబర్ 34 మరియు 35 న కు ఒకరే బియ్యం పంపణీ చేస్తున్నారు. ఒకే పంచాయితీ అయినా గిరిజనులకు ప్రభుత్వం వారు ఇస్తున్న రేషన్ బియ్యం అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని అదే గ్రామానికి చెందిన కుడుమల బయన్న ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రేషన్ మాకు ఎందుకు ఇవ్వవు అని పలు మార్లు అడిగినా బండి బాగాలేదు! రహదారి బాగాలేదు! సదరు పంచాయితీ నుంచి అల్లిపాలెం గుడెంనకు 5 కి.మీ వుందనీ రకరకాల కారణాల చేత ఇబ్బందులు పెడుతున్నారని గిరిజనులు వాపోతున్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకే కొనుగోలు చేయాలి

- రైతులకు న్యాయం జరిగేలా చూడాలి
- సీపీఐ ఆద్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



బాపట్ల, డిసెంబర్ 12 : మిచౌంగ్ తుఫాను దాటికి నేల వాలి నీట మునిగిన వరి పైరు ధాన్యం ఎలా ఉన్నా ప్రభుత్వం నిర్ణయించిన మద్దత్తు ధరకే కొనుగోలు చేయాలని నల్లమడ రైతుసంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో సోమవారం మిచౌంగ్ తుఫాను, కరువు నష్టాలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అధ్యక్షతన జరిగింది. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేబీ శ్రీధర్ స్వాగతం పలకగా ముఖ్యఅతిధి డాక్టర్ రాజమోహన్ మాట్లాడుతూ మిచాంగ్ తుఫాను ప్రభావంతో బాపట్ల పరిధిలోని కంకటపాలెం జమ్ములపాలెం నరసాయపాలెం పర్చూరు పరిదిలోని చెరుకూరు, కారంచేడు, కుంకలమర్రు పరిసర ప్రాంతాలలో తుఫాను ప్రభావంతో పంటలు బాగా దెబ్బతిన్నాయన్నారు. 1967 నాగార్జునసాగర్ ప్రారంభించిన తర్వాత కూడా నల్లమడ డ్రైన్‌లోకి మురుగు నీరు పారుదల జరిగేదన్నారు. గతంలో వాణిజ్య పంటలు పండిరచుకోవడానికి నల్లమడ వాగులో ఉన్నటువంటి నీరు సరిపోయేదన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పంటలు పండిచే రైతులందరూ కూడా వరదల సమయంలో నీరు పోయేందుకు ఆదునీకరణ చేయాలని అధికారంలో ఉన్న ప్రతి ప్రభుత్వాన్ని అడుగుతూనే ఉన్నారన్నారు. కమ్యూనిస్టు పార్టీలు ఆధ్వర్యంలో వరదలు వచ్చిన సమయంలో పంటలు నష్టపోకుండా ఉండడానికి ప్రభుత్వాలతో అనేక ఉద్యమాలు చేశారన్నారు. 1977 సంవత్సరంలో పెదనందిపాడులో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 10 వేలు మందితో నల్లమడ రైతులు పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేసి బంద్ నిర్వహించడంతో ప్రభుత్వం దిగివచ్చి రూ.4.44 కోట్ల నిధులుతో నల్లమడ డ్రైన్‌ని విస్తరణ చేశారన్నారు. చిలకలూరిపేట హైవేలో 2002వ సంవత్సరంలో 9 గంటల పాటు రైతులతో నిరసన దీక్ష చేశానన్నారు. దీంతో ప్రభుత్వం తొమ్మిది కమిటీలు వేసి నల్లమడ డ్రైన్ విస్తరణ గురించి విచారణ చేశారన్నారు. 2016 మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాకుమానులో జరిగిన బహిరంగ సభలో నల్లమడ వాగు ప్రాంత రైతులకు వరదలకు శాశ్వత పరిష్కారాన్ని చేస్తానని హామీ ఇచ్చారన్నారు. పంట పొలాల్లో నిలిచిన వర్షపు నీరు బయటకి వెళ్లడానికి మార్గం లేక పంటలో దెబ్బతింటున్నాయన్నారు. గత రెండు రోజుల క్రితం చంద్రబాబు పర్యటనలో నల్లమోడ డ్రైన్‌కి ప్రభుత్వంలో అత్యధికంగా నిధులు విడుదల చేశానని చెప్పటంలో వాస్తవం లేదన్నారు. డ్రైనేజీ వ్యవస్థలో సక్రమంగా ఉన్నట్లయితే పొలాల్లో ఉన్న వర్షపు నీరు బయటికి వెళ్లడానికి అవకాశం ఉంటుందని రైతులు నష్టపోకుండా ఉంటారన్నారు. డ్రైన్‌లు సక్రమంగా లేకపోవటం వలన పంటలకు సక్రమంగా పండక ఆహార ఆర్థిక సంక్షోభాలు ఏర్పడుతున్నాయన్నారు. రాష్ట్రంలో అతివృష్టి లేదా అనావృష్టి పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ పరిస్థితులన్నీ సక్రమంగా ఉండాలంటే ప్రభుత్వాలు పూనుకొని నష్టపోయిన రైతులకు నష్టపరిహారాలను చెల్లించాలన్నారు. ఎకరానికి సుమారు రూ.60 వేల వరకు ఖర్చు పెడుతుంటే నష్టపోయిన రైతులకు సగం కూడా నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. ఆహార భద్రత వరదల నివారణ ప్రతి ఒక్కరూ ప్రశ్నించాల్సిన ఆవశ్యకత ఎంత్కెన ఉందన్నారు. మాజీ ఎమ్మెల్సీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లి విల్సన్ మాట్లాడుతూ తుఫాను దాటికి రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలకు పైగా అపార వంటనష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం 1.47 లక్షల హెక్టార్లలో మాత్రమే పంట నష్టం అంచనా వేయటం సరికాదన్నారు. తుఫాన్ భీభత్సానికి రైతులు పండిరచిన మిర్చి, పత్తి, మొక్కజొన్న, మినుము, కూరగాయలు తదితర పంటలన్నీ ధ్వంసం అయ్యాయన్నారు. రాష్ట్రంలోని కరువు, తుఫానులు నేపధ్యాన్ని కేంద్రం ప్రభుత్వం జాతీయ విపత్తుగా గుర్తించాలన్నారు. రూ.1000 కోట్ల తక్షణ సాయాన్ని ప్రకటించాలని కోరారు. కౌలుకు తీసుకుని సాగు చేసిన రైతులకు మాత్రమే ప్రభుత్వం నష్ట పరిహారం నేరుగా ఇవ్వాలన్నారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని, పత్తి, మిర్చి పంటలను ఎటువంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో చేతి వృత్తుల ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు శీలం వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోషియేన్ రాష్ట్ర నాయకులు పర్రె కోటయ్య, ప్రొఫెసర్ విజయ్‌కుమార్, అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ గుదె రాజారావు, సీపీఎం కోటేశ్వరరావు, విశ్రాంత అధ్యాపకులు రెడ్డి శాంతారాం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్, షేక్ కాలేషాగారి ఖాదార్ బాషా, చీరాల సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్‌లు సందేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైఖ్యా జిల్లా కన్వీనర్ జె. రత్నకుమారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు త్రిపుర కృష్ణారెడ్డి, సీపీఐ సీనియర్ నాయకులు పొదిలి శ్రీమన్నారాయణ,షేక్ సుభాని, పొట్లూరి రామాంజమ్మ, చీదర్ల కొండయ్య, సన్నమూరి శ్రీనివాసరావు, కోలా వీరాజంనేయులు, మల్లవరపు రమణ, దుర్గాప్రసాద్, శివ తదితరులున్నారు.

## 47 యానాది కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

- ఒక్కొక్క కుటుంబానికి 5వేల రూపాయలు
- ఆర్థిక సాయం అందజేస్తున్న బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ





బాపట్ల, డిసెంబర్ 12: తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల పర్యటన లో తుఫాన్ భాదితులకు ప్రకటించిన ఆర్థిక సాయాన్ని సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కలసి 47కుటుంబాలకు పార్టీ కార్యాలయము నందు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ మీచౌంగ్ తుఫాన్ బారిన పడి నిరాశ్రయులైన బాపట్ల పట్టణం 3వ వార్డ్ రాజీవ్ నగర్ కాలనికి సంబందిచిన 47 యానాదుల కుటుంబాలకి చంద్రబాబు నాయుడు ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయిల ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన వెంటనే ఆయన ఆర్థిక సహాయంను ఆయన అందజేసారు. తుఫాన్ వలన రాష్ట్రము చాల నష్ట పోయింది అని ఈ విపత్తుని వెంటనే జాతీయ విపత్తుగా పరిగణించి తుఫాన్ బాధితులని ఆదుకోవాలి అని ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఈ రోజు చంద్రబాబు బాబు గారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ ను రాసారు అన్నారు. బాపట్ల జిల్లా కేంద్రం అయినప్పటికీ కూడా ఇంకా కొన్ని ప్రాంతాలు వర్షం వస్తే జలాశయాలుగా మారుతున్నాయని , ఆ జలాశయాలలోనే వారు జీవనం సాగిస్తున్నారు అని, వారికీ ఏదోకటి చేయాలి అని చంద్రబాబు బాబు గారితో చెప్పడం జరిగిందని అయన అన్నారు. చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి మరునాడు ఉదయం ఆ ప్రాంతాన్ని సందర్శించి ఈ ప్రాంతం చాల ఘోరంగ వుందని జిల్లా కేంద్రంలోనే దుస్థితి ఇలా ఉండడం చాల బాధగా వుంది అని వారు అన్నారని తెలిపారు. 2024 లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి రాగానే పూర్ టు రిచ్ ఫథకాని పైలెట్ ప్రాజెక్ట్ గ ఇక్కడ నుండే మొదలు పెడదాం అని, వీరి అందరికి పక్క ఇల్లు కట్టించి రోడ్లు కూడా వేసి వారికి నివేసన పట్టాలను ఇద్దామని నారా చంద్రబాబు గారు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర తీరాన విచ్చేసిన యాత్రికులకు అన్న సంతర్పణ

**మాడా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సుమారుగా 8000 వేల మంది భక్తులకు అన్నవితరణ**

**మాడా సుబ్రహ్మణ్యం కు కృతజ్ఞతలు తెలిపిన భక్తులు**





బాపట్ల, డిసెంబర్ 12 : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చెయ్యడమే ధ్యేయంగా బాపట్ల లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడామే లక్ష్యంగా పెట్టుకొని కార్తీక మాసం పురస్కరించుకొని సూర్యలంక సముద్ర తీరాన విచ్చేసిన భక్తులకు బాపట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామ సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గత నెల రోజులు క్రిందట కార్తిక మాసం వచ్చే నాలుగు సోమవారాలకు ప్రతి సోమవారం అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ అన్న వితరణ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. అదేవిధంగా కార్తీక మాసం చివరి సోమవారం కూడా అన్న సంతర్పణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి సుమారుగా 8000 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం తీసుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు అన్నదానం చేయడంలో ఉన్న సంతోషం దీనిలో లేదని ఇందుకే అన్నదానం చేశానని అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చేసేందుకే తెలుగుదేశం పార్టీ తరఫున ప్రతి కార్యక్రమం చేపట్టి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ అన్న కార్యక్రమంలో అన్న సంతర్పణ పాల్గొన్న భక్తులు మాట్లాడుతూ మంచి భోజనం పెట్టారు మీరు చల్లగా ఉండాలని దీవించారు అదేవిధంగా రాబోయేది తెలుగుదేశం పార్టీ కోసం మేము కూడా ఓటు వేసి గెలిపిస్తామని వారు హామీ ఇచ్చారు. అనంతరం వారు అన్నదానం చేసిన మాడ సుబ్రహ్మణ్యం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ మహాభాగ్యం ఎందరికో ఆకలి తీరుస్తున్న అఖండ ఫౌండేషన్ సేవలు మరువలేం..

**అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోపాలం లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు**



బాపట్ల, డిసెంబర్ 12 : అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమానికి 3 క్వింటాళ్ల 50 కిలోల బియ్యాన్ని అందించిన గోపాళం లక్ష్మీనారాయణ జన్మదినాన్ని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దుశ్యాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు అఖండ ఫౌండేషన్ సభ్యులందరూ తెలియజేశారు. ఈ సందర్భంగా గోపాళం లక్ష్మీనారాయణ మాట్లాడుతూబీ అఖండ ఫౌండేషన్ స్థాపించిన నాటినుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. వారు చేసే సేవా కార్యక్రమం నందు నేను చేసిన చిన్న సాయాన్ని గుర్తు పెట్టుకొని నా పుట్టినరోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, విన్నకోట సురేష్ కు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్తీక మాసం నాడు వేల మందికి ఆకలి తీరుస్తూ, ఎండాకాలం చల్లని మజ్జిగతో ప్రజల దాహాన్ని తీరుస్తూ, కష్టం లో ఉన్నానని తెలిసిన వెంటనే ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సాయం చేయటం, అటువంటి సేవ భావం కలిగిన వ్యక్తులందరూ ఒకచోట కలిసి ఒక సంస్థను ఏర్పాటు చేసి కష్టం లో ఉన్న వారిని ఆదుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సేవ చేసే అదృష్టం అందరికీ దొరకదని అ అదృష్టం అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ కే దక్కుతుందని వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, ఫౌండేషన్ ట్రెజరీ చీమల దీన్నే నారాయణ, చేజర్ల సతీష్, పొట్నూరి బాలకృష్ణ, ఆంజనేయ ప్రసాద్, రాజోలు రాము, మల్లంపాటి శేషు, ఉప్పలదిన్నె గోపి, ఆసోది పోతురాజు రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు విన్నకోట సురేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు 4 అర్జీలు తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్




పొన్నూరు, డిసెంబర్ 12 : గుంటూరు జిల్లా పొన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో నాలుగు అర్జీలు అందినట్లు తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ మీడియాకు తెలిపారు1-బిఅడంగల్ 2హౌస్ హెూల్డ్ మ్యాపింగ్1 పట్టాదారు పాస్ పుస్తకం1 మొత్తం4అర్జీలు అందినట్లు తెలిపారు సంబంధిత అధికారులకు పంపినత్వరవే పరిష్కరించేందుకు కృపి చేసానని పేర్కొన్నారు.

## పొన్నూరులో ఆందోళన చేస్తున్న పలువురు అరెస్ట్



పొన్నూరు, డిసెంబర్ 12: పొన్నూరు పట్టణంలో అంబేద్కర్ ను అవమానపరిచిన వ్యక్తి ని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మాల యువసేన అధ్యక్షుడున్యాయవాది పొందుగుల చైతన్య దళితఅంబేద్కర్ వాదులు సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. పట్టణంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు పట్టణంలోఆందోళనలు ధర్నాలకు ఎటువంటి అనుమతి లేదని పోలీసులు హెచ్చరించారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఈవీఎం ప్రదర్శన కేంద్రం




పొన్నూరు, డిసెంబర్ 12: పొన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఈవీఎం ప్రదర్శన కేంద్రం ఏర్పాటు చేశారు. తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ కేంద్రాన్ని పరిశీలించి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గురించి అవగాహన కల్పించడంతోపాటు ఓటు9 ఎలా వేయాలి శిక్షణ ఎందుకు ప్రదర్శన ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు రామకృష్ణ సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు పాల్గొన్నారు.

## మనోహర్‌ను విడుదల చేయాలంటూ ధర్నా



తెనాలి, డిసెంబర్ 12 : తమ అధినేత నాదెండ్ల మనోహర్ ను విశాఖపట్నం టైకూన్ సెంటర్లో వైజాగ్ పోలీసులు నిర్భందించినందుకు తెనాలిలో జనసైనికులు వీరనారీమణుల తెదేపా సభ్యులు ఆందోళమనకూ దిగి మార్కెట్ సెంటర్లో రాస్తారోకోచేసి ధర్నాకు దిగారు. తర్వాత జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను వదలివేయటం జరిగింది.

### ఏమిటీ విశాఖ టైకూన్ సెంటర్ వివాదం?

విశాఖపట్నంలోని సిరిపురం జంక్షన్ నుండి విఐపి రోడ్డుకు వెళ్లే మార్గాన్ని పోలీసులు మూసేసారు. నాలుగు నెలల క్రితమే టైకూన్ సెంటర్ వద్ద రోడ్డును మూసేసారు. అయితే ఇలా హటాత్తుగా ప్రజలు ఉపయోగించే రోడ్డును మూసేయాడానికి ఇదే రోడ్డులో నిర్మిస్తున్న వైసిపి ఎంపి ఎంవివి సత్యనారాయణకి భవనమే కారణమని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఆ భవనానికి వాస్తు దోషం వుందని ఏకంగా రోడ్డునే మూసేసారని ఆరోపిస్తున్నారు. ప్రజా ప్రతినిధుల ఆస్తుల అధికారులు ప్రజలు ఉపయోగించే రోడ్డును మూసేయడం దారుణమని జనసేన నాయకులు అంటున్నారు.

## కోడిపందాల నిర్వాహకులు అరెస్ట్



నిజాంపట్నం, డిసెంబర్ 12: కోడిపందాల నిర్వాహనులను అదుపులోకి తీసుకున్న సంఘటన మండలంలోని పల్లపట్ల గ్రామంలో చోటు చేసుకుంది. సెబ్ సీఐ డి.శ్రీనివాసరావు వివరాల మేరకు తమకు అందిన సమాచారంతో పల్లపట్ల గ్రామంలో రేపల్లె, నగరం సిబ్బందితో దాడులు చేశామన్నారు. దాడులలో 14 మందిని అదుపులోకి తీసుకున్నామని, వీరి వద్ద నుంచి రూ.52,240లు నగదును, 74 కోడికత్తులను, మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేయటం జరిగిందన్నారు. నింధితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలను ఎవరూ అవలంభించిన చర్యలు తప్పవని హెచ్చరించారు...

## పోరంబోకు భూములు కూడా తుఫాను నష్టపరిహారం అందించాలి



రేపల్లె, డిసెంబర్ 12(జిఎన్ఎస్) : తూఫాన్ తో నష్టపోయిన రేపల్లె మండలం బాదే-జన్నే కాలువ పోరంబోకు భూములు సాగు చేస్తున్నవారికి నష్టపరిహారం ఇవ్వాలని రేపల్లె ఆర్డీఓ, తహశీల్దార్ ఆఫీసుల వద్ద ధర్నా నిర్వహించి అనంత రం ఆర్డీఓకి వినతిపత్రం అందజేయటం జరిగింది. కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో జరిగినా కార్యక్రమంలో సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ తుఫాను వల్ల చిన్న రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారు, ప్రతి ఎకరా నష్టం పరిహారం చెల్లిస్తామన్నా ముఖ్యమంత్రి ప్రకటించారు. రేపల్లె మండలం పరిధిలోని బాదే-జన్నే కాలువ పరిధిలో నల్లురిపాలెం, సిగ్గుపాలెం, బొబ్బర్లంక విశ్వేశ్వరం గ్రామాల పరిధిలోని సుమారు 350 ఎకరాల భూమిని 300మంది పైగా పేదలు సాగు చేసుకుంటున్నారు, గతంలో వీరికి పన్ను కట్టించుకుని ప్రభుత్వం నుండి అన్ని సబ్సిడీలు నష్ట పరిహారాలు అందించే వాళ్ళు,ఈ మూడు సంవత్సరాల కాలంలో ఆన్లైన్ కాలేదు అనే పేరుతో ఎటువంటి నష్టపరిహారాలు ఇవ్వటం లేదు,వీళ్ళు అనేక కష్టాలు ఎదుర్కొని వాస్తవమైనటువంటి సాగుదారులుగా ఉండి వ్యవసాయ కార్మికులు,సన్నకారు రైతులు ఎకరానికి 40వేల రూపాయలు పెట్టుబడి పెట్టి,వ్యవసాయం చేస్తు తుఫాన్ ప్రభావం వల్ల సర్వం కొల్పాయారు,కానీ వీరికి పట్టాలు లేవు అని నష్టపరిహారం ఇవ్వకుండా అనర్ధులను చేస్తున్నారు, జిల్లాలో ఉన్న వరిపంట మొత్తం దెబ్బతిన్నది అని జిల్లాస్థాయి రెవెన్యూ అధికారులు,అగ్రికల్చర్ అధికారులే స్వయంగా చెబుతున్నారు, మరియు పైన ముఖ్యమంత్రి గారు కూడా అన్ని భూములు నమోదు చేయమని చెప్పారు కావున జిల్లా కలెక్టర్ స్పందించి వాస్తవ సాగుదారులైన పేదలకి నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇవ్వకుండా అని ప్రభుత్వాలు జాప్యం చేస్తూ వచ్చాయి,గత 3 సంవత్సరాల కాలం నుండి పన్ను కూడా కట్టించుకోవటం లేదు పై స్థాయిలో ప్రతి ఎకరా భూమిని నమోదు చేస్తాం నష్టపరిహారం ఇస్తామని ప్రకటనలు ఇస్తున్నప్పటికీ ఈ భూములకు పట్టాలు లేవు పోరంబోకు అంటూ ఎన్యుమరేషన్ చేయటం లేదు,కనీస మానవత్వంతో అయినా వాస్తవ సాగు చేసుకుంటున్నా రైతులు అందరికి నష్టపరిహారం ఇవ్వాలని, పొలం సాగుచేస్తున్నవారి సెల్ఫ్డిక్లరేషన్ ద్వారా విఆర్ఓతో పరిశీల న చేయించి నష్టపరిహారం నమోదుచేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ,ప్రభుత్వా అధికారులు, ప్రకటనలకు పరిమితం అవ్వకుండా కింద స్థాయిలో సాగుచేస్తున్నా వాస్తవ రైతులకి నష్టపరిహారం అందించాలి. ఈ భూములను నమోదు చేయకపోతే ప్రభుత్వ కార్యాలయాల,రైతు భరోసా కేంద్రాల వద్ద బైఠాయించి ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ ధర్నాలో నల్లూరిపాలెం, సింగుపాలెం, విశ్వేశ్వరం బొబ్బర్లంక నల్లూరు గ్రామాల పరిధిలో భూములు సాగు చేసుకుంటున్న పేదలు పాల్గొన్నారు. కౌలురైతు నాయకులు జి దానియేలు, డి.బాబురావు, కే.మరిదాసు, జి జై పాలు యెహాను జీ లక్ష్మయ్య తదితరులు, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు..

## ప్రజా వ్యతిరేక చట్టము యాక్టు 27 ను రద్దు చెయ్యాలి

### ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు 27/22 రద్దు చెయ్యాలి : న్యాయవాదుల డిమాండ్



రేపల్లె, డిసెంబర్ 12 (జిఎన్ఎస్) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ఒక క్రొత్త చట్టము ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు 27/22 రద్దు చెయ్యాలని న్యాయవాదులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ప్రజా వ్యతిరేక చట్టము ల్యాండ్ టైటిలింగ్ యాక్టును వెంటనే రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. సదరు చట్టమునకు సంబంధించిన విషయాలు న్యాయ నిపుణులతో సంప్రదించకుండా ప్రజాభిప్రాయము తీసుకోకుండా రహస్యముగా అమలు చేయటాన్ని తప్పు పట్టారు.ప్రజల స్థిరాస్తుల విషయములో తగాదాలు ఏర్పడి నప్పుడు తగాదాలు పరిష్కరించు అధికారము సివిల్ కోర్టుల పరిధి నుంచి తప్పించి ప్రభుత్వముచే నియమింపబడు జిల్లా స్థాయి ట్రిబ్యునల్స్ ఆధికారములు బదిలీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ట్రిబ్యునల్ ఉత్తర్వులపై సివిల్ కోర్టు పరిధిని తప్పించి నేరుగా హైకోర్టుకు అప్పీలు అధికారాలు ఇవ్వటం వ్యయ ప్రయాసలతో కూడుకున్నది చెప్పారు. ట్రిబ్యునల్ చైర్మన్గా రెవెన్యూ అధికారిని నియమించే అవకాశము ఉందన్నారు. సదరు తగాదాలు పరిష్కరించుకొనుటకు ప్రస్తుతము అమలులోవున్న చట్టములతో సంబంధము లేకుండా సహజ న్యాయ సూత్రాల ఆధారముగా తీర్పులు ఇవ్వడము జరుగుతుంది చెప్పారు సదరు సహజ న్యాయ సూత్రములను పరిగణలోనికి తీసుకురావడానికి ఏలాంటి న్యాయ చట్టములను రూపొందించి ఉండలేదు. సదరు తీర్పులు రెవెన్యూ అధికారుల విచక్షణమీద ఆధారపడే అవకాశము ఉన్నది. సదరు చట్టము తేవడానికి ముఖ్య ఉద్దేశము ప్రజల స్థిరాస్తి హక్కులను న్యాయ వ్యవస్థ పరిధి నుండి తొలగించి రాజకీయ కబంధ హస్తములలోనికి తీసుకోవటానికి అవకాశము ఉందన్నారు. రాజకీయ ఒత్తిడుల కారణముగా సామాన్య మానవునికి న్యాయము అందకపోగా అన్యాయము జరిగే అవకాశము ఎక్కువగా ఉంటున్నారు. అంతేకాక సామాన్య మానవునికి న్యాయము అందుబాటులో ఉండదు. మరియు అతడు అనేక వ్యయ ప్రయాసాలకు లోనై దూర ప్రాంతాలకు తిరుగుతూ అనేక కష్టనష్టములకు గురియయ్యే అవకాశము ఉందని తెలిపారు. ప్రజానీకము, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, రైతు సంఘాలు, అందరూ తమ రాజ్యాంగ పరమైన హక్కులను కాపాడుకొనుటకు క్రొత్త చట్టమును రద్దు చేసేంతవరకు పోరాడాలని పిలుపు నిచ్చారు.

## ఓపెన్ మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డర్ పోటీలలో రేపల్లె వాసి



రేపల్లె, డిసెంబర్ 12 : ఓపెన్ మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డర్ పోటీలలో రేపల్లె వాసి ఇ.వి.యన్ కుమార్ స్వర్ణం పతకం సాధించారు. విజయనగరం జిల్లా రాజాంలో జి.యం.ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో డిబిబిఏ అసోసియేషన్ నిర్వహించిన ఓపెన్ మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ 2023 పోటీల్లో 90మంది పాల్గొనగా రేపల్లె పట్టణంకు చెందిన ఇ.వి.యన్ కుమార్ ప్రతిభ కనపర్చి స్వర్ణం పతకంను గెలుచుకున్నాడు. పట్టణంలోని తాలూకా ఎదురు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు పైన నెలకొల్పిన బీఆర్ఎస్ పర్ జిమ్లో ట్రైనర్ భూపతి రాజేష్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతూ పోటీలలో పాల్గొన్న ఇ.వి.యన్ కుమార్ 60కేజీల విభాగంలో ప్రథమస్థానం కైవసం చేసుకొని స్వర్ణ పతక విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా కుమార్ను జిమ్ నిర్వహకుడు శిక్షకుడు భూపతి రాజేష్ అభినందనలు తెలుపుతూ భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థానం తెచ్చుకోవాలని కోరారు.

## టిట్కో గృహాలకు మంచినీరు విద్యుత్ అందించాలి: సిపిఐ



పొన్నూరు, డిసెంబర్ 12 : పొన్నూరు టిట్కో గృహాలలోమంచినీరు విద్యుత్ సౌకర్యం పూర్తిగా కల్పించాలని సిపిఐ అధ్యక్షుడు ఆరేటి రామారావు టిట్కో గృహ యజమానులతో కలిసి సోమవారం మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ కు వినతిపత్రం అందించారు. ఉదయం ఇస్తున్న మంచినీరు 3వ ఫ్లోర్ వరకు అందటం లేదని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యుత్ సౌకర్యం లేదని తెలిపారు. సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు. సిపిఎంఎల్ గోగినేని పరుశురామయ్య పాల్గొన్నారు.

## తుఫాను బాధితులను ఆదుకోవాలని...

### కమిషనర్కి వినతి పత్రం అందించిన సిపిఎం పార్టీ నాయకులు సిహెచ్ మణిలాల్



రేపల్లె, డిసెంబర్ 12(జిఎన్ఎస్) : జగనన్నకాలనీలో వర్షంనీళ్ల మధ్యలో నివాసం ఉంటున్న పేదలు అందరికీ 2500డబ్బులు,25 కేజీల బియ్యం నిత్యవసరాలు పంపిణీ చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సీపీఎం పార్టీగా వినతిపత్రం అందించారు. ఇ సందర్భంగా స్థానిక 18 వార్డు సచివాలయం వద్ద తుపాన్ వల్ల మేము ఉపాధి కోల్పోయాం ఇప్పటికీ వర్షం నీళ్లలోనే నివాసం ఉన్నాంఅని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ రేపల్లె పట్టణంలో వందల సంఖ్యలో పేదలు జగనన్న కాలనీలో తుఫాను వల్ల ఈరోజుకీ వర్షంనీటిలో నివాసం ఉంటున్నప్పటికీ ఈ రోజుకు నష్టపరిహారం అందించలేదు, సాక్షాత్తు జిల్లా స్థాయిలో డీఎస్ఓ గారే రేపల్లె జగనన్న కాలనీలో అందరికీ నిత్యవసరాలు అందించామని చెబుతున్నప్పటికీ ఇక్కడ వర్షం నీటితో ఉన్నా వారికి అందలేదు,జగనన్న కాలనీలో కనీసం రోడ్లు లేకపోవడంతో నేటికి మోకాళ్ళ లోతు వర్షం నీళ్లలో నడుస్తున్నారు,ఆర్టి 67 ప్రకారం వర్షంనీళ్ల మధ్యలో ఉన్న పేదలందరికీ 2500రూపాయలు చొప్పున ఇంటింటికి తిరిగి అందించాలని ప్రకటనచేశారు.కానీ అధికార యంత్రాంగం పైనుంచి స్పష్టమైన ఆర్డర్స్ లేవని చెప్తున్నారు.పైన ముఖ్యమంత్రి గారు ప్రకటించిన పద్ధతుల్లో ఇప్పటికీ వర్షం నీటిలో నివాసం ఉంటున్న జగనన్న కాలనీ వాసులందరికీ నగదు అందించాలని లేని నేపథ్యంలో పేదలను కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కె.వి లక్ష్మణరావు, ఆగస్టన్,కె.ఆస్విరథం, కే.వెంకట్రావు, స్థానిక మహిళలు కే.నాంచారమ్మ, ఆదిలక్ష్మి, పిచ్చయ్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

## మనందరి అభివృద్ధి కోసమే... మళ్లీ జగనే కావాలి..!



గుంటూరు, డిసెంబర్ 12 : ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తి వృద్ధికి దోహద పడిన మన ప్రియతమ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి మనకోసం మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆశిస్తూ రాష్ట్ర ప్రజలందరూ తీర్మానిస్తున్నారని జేఏసీ కన్వీనర్ ఉడత కృష్ణ అన్నారు, సోమవారం సాయంత్రం 119వ సచివాలయం పరిధిలోని 37వ డివిజన్ చంద్రమౌళి నగర్ జీరో లైన్ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో డివిజన్ ఇన్ఛార్జ్ ఆనం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మళ్లీ జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈ ఒక్క డివిజన్లోనే ఈ ప్రభుత్వంలో ఏడు కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు అందించాలంటే రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని లక్షల కోట్ల అందించారో ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు, ఈ కార్యక్రమంలో వైసిపి కన్వీనర్లు శివ పార్వతి, శ్రావణ కుమార్ రెడ్డి, మృత్యుంజయ రెడ్డి, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు, కార్యకర్తలు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంయుఎల్ ఆఫీస్ ఐదో వార్డ్లో ఓపెనింగ్



పొన్నూరు, డిసెంబర్ 12 : ఈరోజు ఇండి యన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ నంద్యాల ఐదో వార్డులో ప్రజా సేవ కొరకు పార్టీ ఆఫీస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మౌలానా అబ్దుల్ సలాం మరియు ఉమ్మడి జిల్లా యూత్ ప్రెసిడెంట్ హరోణ్ రషీద్ నంద్యాల కన్స్ట్రక్షన్ ఎమ్మెల్యే అభ్యర్థి అబ్బాస్ చేతుల మీదుగా ఓపెన్ చేయడం జరిగినది మౌలానా అబ్దుల్ సలాం మాట్లాడుతూ ఐ యు ఎం ఎల్ పార్టీ నంద్యాల కు కొత్తది ఏమీ కాదు 1906 నుంచి బ్రిటిష్ వాళ్లతో పోరాడి భారతదేశానికి స్వతంత్రం తేవడంలో పోరాణిన పార్టీ మరియు అదే కాకుండా అధికారంలో ఉన్న లేకున్నా భారతీయులు భారత దేశంలో ఉన్న ఇతర దేశాల్లో ఉన్న వారి సంక్షేమం వారి అభివృద్ధి మరియు వారికి విద్య వైద్య విద్య ఇలాంటి ఎన్నో సంక్షేమాలు చేసింది చేస్తూ వస్తుంది కావున ప్రజలు ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీకి అధికారం ఇస్తే ప్రతి ఒక్క భారతీయునికి బంగారు భవిష్యత్తు అందించే విధంగా పని చేకూరుస్తుందని చెప్పడం జరిగింది మరియు ఎమ్మెల్యే కాండిడేట్ అబ్బాస్ ప్రజల సేవ కొరకు ఎప్పుడు తలపులు ఆఫీస్కి తెరిసే ఉంటాయి ఎలాంటి సేవకైనా%ఙబఎశ్రీ% సిద్ధంగా ఉంటుంది జిల్లా జనరల్ సెక్రెటరీ సాజిద్ ప్రజలు ముస్లిం లీగ్ పార్టీకి ఆహ్వానించాలని చెప్పడం జరిగింది. ఉమెన్స్ లీగ్ ప్రెసిడెంట్ జహా ఆరా బేగం టౌన్ లో పల్లెల్లో ప్రతి ఒక్క వార్డు ప్రతి ఒక్క పల్లెకు ముస్లిం లీగ్ ఇన్చార్జులు ఉంటారని చెప్పడం జరిగిందిఈ సమావేశానికి టౌన్ ప్రెసిడెంట్ జాకీర్ బాబా ఫక్రుద్దీన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సు తనిఖీలో వెలుగు చూసిన అపరిచితులు వదిలిన బ్యాగ్‌లు

- డిపోలో పరిశీలించగా గంజాయి ప్రత్యక్షం
- పోలీస్ స్టేషన్ లో అప్పగించిన డ్రైవర్లు
- దర్యాప్తు చేస్తున్న ఎస్.ఐ డి.ఆనంద్ కుమార్



జగ్గయ్యపేట డిసెంబర్ 12జగ్గయ్యపేట డిపో బస్సులో అపరిచితుడు వదిలేసిన బ్యాగ్ నందు గంజాయి లభ్యం. జగ్గయ్యపేట డిపో కి చెందిన బస్సు తిరుపతి కి వెళు తుండగా కావలి చెక్ పోస్ట్ వద్ద బస్సు లో తనిఖీ చేయగా అనుమానాస్పదంగా రెండు బ్యాగులు ఉండటంతో వాటిని ఎవరివని విచారించినా ఎవరు ప్రయాణికులు సమాధానం చెప్పకపోవడంతో కావలి పోలీస్ వారు మీ డిపోలో అధికారులకు అందజేయమని డ్రైవర్లకు సూచించడంతో వారి సూచనతో సోమవారం ఉదయం జగ్గయ్యపేట డిపోకు చేరుకున్న డ్రైవర్లు డిపో అధికారులకు వాటిని అందజేశారు. వాటికి జాయింట్ గా వేసి ఉన్న



తాళాలను డిపో అధికారుల సమక్షంలో పగలకొట్టి ఏముందో నని పరిశీలించగా ఒక బ్యాగులో బట్టలు, మరోక బ్యాగులో మూడు ప్యాకెట్లలో గంజాయి ఉందని గుర్తించి, పోలిస్ స్టేషన్లో గంజాయి సుమారు 3.870 గ్రాములు ఇద్దరు డ్రైవర్లు ఫిర్యాదు చేసిజగ్గయ్యపేట ఎస్.ఐ డి.ఆనంద్ కుమార్కు అందజేశారు. జగ్గయ్యపేట పట్టణ ఎస్.ఐ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కేసు నమోదు చేసి బస్సులో గంజాయి ఎక్కడి నుంచి వచ్చింది ఎవరైనా మర్చిపోయారా, బస్సును ప్రయాణ సాధనాలుగా వినియోగించుకొని గంజాయి తరలిస్తున్నారా? నిందితులు ఎవరు అనే కోణంలో కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తునట్లు ఎస్.ఐ తెలియజేశారు.

## స్పందన అర్జీలను తక్షణం పరిష్కరించాలి



రేపల్లె, డిసెంబర్ 12(జిఎన్ఎస్) : స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరిత గతిన పరిష్కరించాలని రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి హేలా షారోన్ అధికారులను ఆదేశించారు. సోమవారం రెవిన్యూ డివిజల్ అధికారి కార్యాలయంలో.. నిర్వహిం చిన స్పందనకు 9 అర్జీలు అందాయన్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే గొప్ప వేదిక స్పందన అన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు వెంటనే పంపించటం జరుగుతుందని అన్నారు. అధికారులు చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

## ఫెలోషిప్ నూతన కార్యాలయం ప్రారంభం



రేపల్లె, డిసెంబర్ 12(జిఎన్ఎస్) : నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ నూతన కార్యాలయంను ఐఆర్ఇప్ సంస్థ అధినేత బిషప్ డాక్టర్ ఇమ్మనియేలు రెబ్బ ప్రారంభించారు. పట్టంలోని తాలూకా ఎదురు బాలాజీ టవర్స్లో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిషప్ ఇమ్మానుయేల్ రెబ్బ మాట్లాడుతూ పాస్టర్ల మధ్య స్నేహ సంబంధాలు మెరుగు పరిచేందుకు ఇదొక వేదిక అన్నారు. నియోజకవర్గంలోని పాస్టర్లు అందరూ ఆత్మీయంగా బలపడేందుకు కావలసిన శిక్షణ తరగతులు నిర్వహించటంతో పాటు సమస్యలు పరిష్కరించేందుకు సమిష్టిగా సంఘం తరుపున కృషి చేస్తామన్నారు. కార్యక్రమములో కమిటీ సభ్యులు పాస్టర్ కొండేటివేంకటేశ్వరావు, పాస్టర్ శామ్యూల్, పాస్టర్ దినేష్, పాస్టర్ సంపత్ కుమార్, పాస్టర్ జాన్ బాబు పాస్టర్ ఇమ్మానుయేల్ పాస్టర్ షారోన్ పాస్టర్ సాల్మన తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల నిర్వాహకులు అరెస్ట్

నిజాంపట్నం, డిసెంబర్ 12(జిఎన్ఎన్) : కోడిపందాల



నిర్వాహనులను అదుపులోకి తీసుకున్న సంఘటన మండలంలోని పల్లపట్ల గ్రామంలో చోటు చేసుకుంది. సెబ్ సీఐ డి.శ్రీనివాసరావు వివరాల మేరకు తమకు అందిన సమాచారంతో పల్లపట్ల గ్రామంలో రేపల్లె, నగరం సిబ్బందితో దాడులు చేశామన్నారు. దాడులలో 14 మందిని అదుపులోకి తీసుకున్నామని, వీరి వద్ద నుంచి రూ.52,240లు నగదును, 74 కోడికత్తులను, మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేయటం జరిగిందన్నారు. నింధితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలను ఎవరూ అవలంభించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భవానీపీఠం ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన







తాడికొండ, డిసెంబర్ 12 : మండల కేంద్రమైన తాడికొండలోని శివాలయం వీధి నందుగల తాడి కొండ భవానిపీఠం ఆధ్వర్యంలో తాడికొండ శివారు,బడేపురం కొండ దిగువన గల తాడికొండ భవాని పీఠం వారి భవాని క్షేత్రం నందు కార్తీక సోమవారం మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని ఉమామహేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన,లక్ష కుంకుమా ర్చన, గంగా భవాని సమేత భవాని శంకరుని శాంతి కళ్యాణం, లక్ష్మి గణపతి, మృత్యుంజయ, రుద్రయాగం పూర్ణాహుతి మహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా విగ్నేశ్వర పూజ, పుణ్యాహ వచన, పంచగవ్య ప్రాశన, అభిషేకం, నవవిధ పుష్పార్చన, సుహాసిని పూజ, ఉమా మహేశ్వర కళ్యాణం,హొమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పీఠ వ్యవస్థాపకులు కొల్లిపర నాగకోటేశ్వర శర్మ, ధర్మపత్ని సుగుణ, కోశాధికారి శ్రీమతి సుభాషిణి దినేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు. చివరగా అన్నప్రసాద వితరణ జరిగింది.

## సి ని మా

# క్లోజప్‌లో అందాల తేజస్వి



మహేష్ బాబు, సమంత జంటగా నటించిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రం ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ తేజస్వి మదివాడ. ఈమె మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. సమంత చెల్లి పాత్రలో కనిపించిన తేజస్వి ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి మెప్పించిన విషయం తెల్సిందే.రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో ఐస్‌క్రీం అనే సినిమాలో నటించడం ద్వారా సెన్షేషనల్ హీరోయిన్ గా మారింది. అయితే తెలుగు అమ్మాయి అవ్వడం వల్ల టాలీవుడ్ లో పెద్ద సినిమాల్లో నటించే అవకాశం ఈ అమ్మాయికి దక్కలేదు. చిన్నా చితక పాత్రల్లో నటిస్తూ దాదాపు దశాబ్ద కాలం కెరీర్ లో ముందుకు సాగింది. బిగ్ బాస్ షోలో ఎంట్రీ ఇచ్చి తనదైన ముద్ర వేసేందుకు ప్రయత్నించింది. ఇక సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా ఈమె అందమైన ఫోటోలు షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా ఇలా క్లోజప్ లో తన అందమైన క్యూట్ ఫేస్ ను మరియు క్లీ వేజ్ షో చేస్తూ నెటిజన్స్ కి మతి పోగొడుతోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.పలు సినిమాలు, సిరీస్‌ల్లో నటించిన ఈఅమ్మడు గత రెండుమూడు సంవత్సరాలుగా వెండి తెరపై ఎక్కువగా కనిపించడం లేదు. అయితే ఇలాంటి అందమైన ఫోటో లను మరిన్ని షేర్ చేస్తే తప్పకుండా తెలుగు లేదా తమిళ్ భాషల నుండి అయినా ఆఫర్లు వచ్చే అవకాశాలు లేకపోలేదు.

# టెంప్టేషన్ మౌని హైదరాబాద్ విజిట్ దేనికో



డేటింగ్ రియాలిటీ షో టెంప్టేషన్ ఐలాండ్ భారతీయ వెర్షన్ బ్యాంగ్‌తో ప్రారంభమైంది. ఇది మానవ సంబంధాలు ప్రేమాయణాల నేపథ్యంలోని రియాలిటీ షో. తమ సంబంధాలను పరీక్షించుకునేందుకు చాలామంది పాపులర్ జంటలు ఈ షోలో పాల్గొన్నారు. నవంబర్ 3న జియో సినిమాలో లాంచ్ అయిన ఈ షోకి మౌని రాయ్ - కరణ్ కుంద్రా సహ-హోస్ట్ లుగా ఉన్నారు. షో ఇప్పటికే రసకందాయంలో పడింది. కానీ ఇంతలోనే మౌని హైదరాబాద్ విజిట్ నుంచి కొన్ని ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్‌గా మారాయి. రియాలిటీ షో విషయానికి వస్తే.. ఈ షోలో పాల్గొన్న జంటలలో చేష్టా భగత్ - అర్జున్ అనేజా వారి సంబంధంలో సవాళ్లను ఎదుర్కొన్నారు, ఇద్దరూ ఒకరిపై ఒకరు శారీరక హింసకు పాల్పడ్డారని ఆరోపించుకున్నారు. అయితే క్వీన్ ఆఫ్ హార్ట్స్ మౌని రాయ్ ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించారు. ఎవరైనా జంట రిలేషన్‌లో ఉన్నప్పుడు పక్క చూపులు చూడటం సరికాదని మౌని వాదించారు. మౌని రాయ్ షో చాలా సీరియస్ నేపథ్యం ఉన్న రియాలిటీ షో. ఈ షోలో రకరకాల సంఘర్షణలు రక్తి కట్టిస్తున్నాయి. షో ప్రారంభంలోనే సభ్యుడు చేష్టా భగత్ వేరొకరిపై తన భావాలను గురించి తెలుసుకున్న తర్వాత తన భాగస్వామి అర్జున్ అనెజాను చెంపదెబ్బ కొట్టినట్లు తెలిసింది. అదే సమయంలో నిఖిల్ మెహతాతో చేష్టా సంబంధాన్ని ఏర్పరుచుకున్నప్పుడు ఆమె అర్జున్ నుండి శారీరక వేధింపులకు కూడా గురైంది. తాను చేష్టా చర్యలపై స్పందించడం వల్లనే చెంప దెబ్బ కొట్టానని అర్జున్ తనను తాను సమర్థించుకున్నాడు. ఈ కార్యక్రమం హోస్ట్ మౌని రాయ్ ఈ విషయంపై మాట్లాడుతూ, హింసను ఆశ్రయించడం అనేది ఎవరికీ ఎప్పటికీ పరిష్కారం కాదని పేర్కొంది. మౌని మాట్లాడుతూ, అందరూ తప్పులు చేస్తారు. మనమంతా అంగీకరిస్తాము. కానీ ఎవరినైనా కొట్టడానికి చేయి ఎత్తడం తప్పు! అది అబ్బాయి అయినా, అమ్మాయి అయినా తప్పు తప్పు! ప్రతి చర్యకు నిర్దిష్ట ప్రతిచర్య ఉంటుందని మేం అర్థం చేసుకున్నాము. కానీ తరచుగా మీ ప్రతిచర్యలు వాస్తవ చర్య కంటే పెద్దవిగా మారతాయి అని వ్యాఖ్యానించింది. మౌని కూడా చేష్టతో ఇలా వ్యాఖ్యానించారు. మీరు మీ భాగస్వామితో శారీరక ఘర్షణకు బదులు మీ భావాలను వ్యక్తం చేసి ఉంటే, మీరు సరిగ్గానే ఉండేవారు! మీరు హింసను ఆశ్రయించిన క్షణం, ఆ తర్వాత మీరు తప్పు చేసిన వ్యక్తిగా నిలబడవచ్చు! మీ చర్యలు మీ గురించి చాలా వివరిస్తాయి.. అని అన్నారు. గౌరవం లేనిచోట సంబంధం కొనసాగదు.. ఇది సున్నితమైన అంశం.. మనం దానిపై సున్నితంగా వ్యవహరించాలి! అని పేర్కొంది. ఐదు జంటలు వారి సంబంధాల బలాన్ని అంచనా వేయడానికి టెంప్టర్‌లతో ప్రత్యేక విల్లాలలో వసతి పొందారు. ప్రదర్శన ఆరు వారాల పాటు కొనసాగింది. ఇప్పుడు దాని ముగింపుకు సిద్ధమవుతోంది. షో చివరి ఎపిసోడ్ 15 డిసెంబర్ 2023న ప్రసారం కానుందని అంచనా. మౌని రాయ్ త్వరలో దిల్జిత్ దోసాంజ్‌తో స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పంజాబీ సూపర్‌స్టార్‌తో ఉన్న ఒక ఫోటోని షేర్ చేసింది. అలాగే దిల్జీత్ తో కలిసి మౌని తదుపరి మ్యూజిక్ వీడియోలలో ఒకదానిలో కనిపించనుంది. ఏక్తా కపూర్ క్యుంకీ సాస్ భీ కభీ బహు థీతో టెలివిజన్ రంగంలోకి ప్రవేశించినప్పటి నుండి మౌని రాయ్ చాలా ఎత్తుకు ఎదిగారు. నాగిన్‌లో నటించిన తర్వాత బాగా పాపులరైంది. మౌని 2018లో అక్షయ్ కుమార్ గోల్డ్ చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. గత సంవత్సరం అయాన్ ముఖర్జీ భారీ చిత్రం బ్రహ్మాస్త్రలో కనిపించింది. ఇటీవల ఆమె జుబిన్ నౌటియాల్‌తో కలిసి డోటరా అనే మ్యూజిక్ వీడియోలో కూడా కనిపించింది. మౌని రాయ్ చివరిసారిగా వెబ్ సిరీస్ సుల్తాన్ ఆఫ్ ఢిల్లీలో కనిపించింది. ఇటీవలి ఇంటర్వ్యూలో మౌని సుల్తాన్ ఆఫ్ ఢిల్లీ.. బ్రహ్మాస్త్ర వంటి ప్రాజెక్టులు తనలోని నటి విషయమై ప్రజల అభిప్రాయాన్ని మార్చాయని అంది. బ్రహ్మాస్త్ర పూర్తిగా భిన్నమైనది. మీరు గోల్డ్, రా.. మేడ్ ఇన్ చైనా చూసినప్పుడు నేను చాలా ఇండియనైజ్డ్ పాత్రలను పోషించాను. నాగిన్ - సతి తర్వాత ప్రజలు నన్ను చీర కట్టుకున్న భారతీయ పాత్రలో మాత్రమే చూడగలిగారు. బ్రహ్మాస్త్ర విడుదల కాని సమయంలో మిలన్ సర్ నన్ను ఈ క్యాబరే డాన్సర్ నయనతార అని భావించాడట. ఫిలిం మేకర్స్ నన్ను విభిన్న పాత్రల్లో చూపించగలిగే స్థాయికి ఎదిగానని నమ్ముతున్నాను. వారు అంత గొప్ప పాత్రలు రాస్తున్నారు. నేను నిజంగా ఎగ్జయిట్ అవుతున్నాను అని మౌని అన్నారు.

# గుంటూరు కారం.. అమ్ము.. రమణగాడు







సూపర్ స్టార్ మహేష్ బాబు త్రివిక్రమ్ దర్శకత్వంలో చేస్తున్న గుంటూరు కారం సినిమా వచ్చే సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఇక సినిమా విడుదలకు టైం దగ్గర పడుతూ ఉండడంతో చిత్ర యూనిట్ సభ్యులు ప్రమోషన్స్ తో మంచి హైప్ క్రియేట్ చేసే ప్రయత్నం అయితే చేస్తూ ఉన్నారు. ఇక సినిమాకు సంబంధించిన సాంగ్స్ ద్వారానే ఈ సినిమాకు క్రేజ్ తీసుకురావాలని ఆలోచిస్తున్నారు. ఇప్పటికే పోస్టర్స్ ద్వారా అయితే పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ అయ్యాయి. మొదట కొంత నెగిటివ్ కామెంట్స్ వచ్చినప్పటికీ ఆ తర్వాత మాత్రం త్రివిక్రమ్ తన అప్డేట్స్ ద్వారా బజ్ అయితే క్రియేట్ చేస్తూ ఉన్నాడు. ఇక మొదటి పాట ధమ్ మసాలా మంచి క్రేజ్ అందుకున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మరొక పాటను కూడా విడుదల చేయాలి అని డిసైడ్ అయ్యారు. లండన్ బ్యూటీ రుక్సార్ ధిల్లానా టాలీవుడ్‌కి సుపరిచితమే. అమ్మడు కృష్ణార్జున యుద్దంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. అటుపై ఏబీసీడీ అశోక వనంలో అర్జున కళ్యాణం లాంటి చిత్రాల్లో నటించింది. కానీ ఏవి రుక్సార్ కెరీర్ కి కలిసి రాలేదనే చెప్పాలి. అందం.. అభినయం...ప్రతిభ ఉన్నా! రుక్సార్ కెరీర్ ముందడుగు పడటానికి అవేవి ఉపయోగ పడటం లేదు. చేతిలో ఒకటి రెండు అవకాశాలతో గ్యాప్ లేకుండా పనిచేస్తుందనే! ట్యాగ్ తప్ప కెరీర్ ని మాత్రం స్పీడప్ చేయడం లేదు. పేరు తీసుకు రావడం లేదు. శాండిల్ వుడ్...బాలీవుడ్ లోనూ అదే పరిస్థితి కనిపిస్తుంది. మరి ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో అమ్మడు ఎలా ముందుకు సాగుతుంది? అన్నది చూడాలి. నెట్టింట మాత్రం ఎప్పటి కప్పుడు కొత్త ఫోటోలతో యువత దృష్టిని మాత్రం ఆకర్షిస్తుంది. అందాల విందులో తనదైన మార్క్ తప్పని సరి అంటుంది. గ్లామర్ వరల్డ్ లో ఎంత మంది భామలున్నా! నాదైన ప్రత్యేకతని చాటకపోతే? ఎలా అంటూ ట్రీట్ ఇస్తుంటుంది. తాజాగా రుక్సార్ మరో కొత్త ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా చిట్టిపొట్టి దుస్తుల్లో గ్లామర్ కా బాప్ అనిపించే లుక్ లో ఆకట్టుకుంటుంది. కురచ దుస్తుల్లో రుక్సార్ అందాల దాడి వావ్ అనిపించకుండా ఉండలేదు. కురచ దుస్తుల్ని కవరప్ చేస్తూ జీన్స్ జాకెట్ ధరించింది. ఇక అమ్మడి టోన్డ్ బాడీని మాత్రం తనదైన శైలిలోనే ఆవిష్కరించింది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్‌గా మారింది. రుక్సార్ అభిమానులు చూసి ఆస్వాదించకుండా ఉండలేకపోతున్నారు. మరి ఈ రకమైన ఎలివేషన్లు కొత్త అవకాశాలకు దారులు వేస్తున్నాయా? అంటే అదీ అంత ఈజీ కాదనే చెప్పాలి. ఇన్ స్టా ఎలివేషన్లు కేవలం అక్కడివరకూ పరిమితమవుతున్నాయి. అతికొద్ది మంది మాత్రమే ఇన్‌స్టా క్రేజ్‌తో అవకాశాలు అందుకోగల్గుతున్నారు. మరి ఆ వరుసలో రుక్సార్ నిలవాలని ఆశిద్దాం.

# ధిల్లానా అలా ధమ్ ధమ్ చేయోదలా!

లండన్ బ్యూటీ రుక్సార్ ధిల్లానా టాలీవుడ్ కి సుపరిచితమే. అమ్మడు కృష్ణార్జున యుద్దంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. అటుపై ఏబీసీడీ అశోక వనంలో అర్జున కళ్యాణం లాంటి చిత్రాల్లో నటించింది. కానీ ఏవి రుక్సార్ కెరీర్‌కి కలిసి రాలేదనే చెప్పాలి. అందం..అభినయం...ప్రతిభ ఉన్నా! రుక్సార్ కెరీర్ ముందడుగు పడటానికి అవేవి ఉపయోగ పడటం లేదు. చేతిలో ఒకటి రెండు అవకాశాలతో గ్యాప్ లేకుండా పనిచేస్తుందనే! ట్యాగ్ తప్ప కెరీర్ ని మాత్రం స్పీడప్ చేయడం లేదు. పేరు తీసుకు రావడం లేదు.



శాండిల్ వుడ్...బాలీవుడ్ లోనూ అదే పరిస్థితి కనిపిస్తుంది. మరి ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో అమ్మడు ఎలా ముందుకు సాగుతుంది? అన్నది చూడాలి. నెట్టింట మాత్రం ఎప్పటి కప్పుడు కొత్త ఫోటోలతో యువత దృష్టిని మాత్రం ఆకర్షిస్తుంది. అందాల విందులో తనదైన మార్క్ తప్పని సరి అంటుంది. గ్లామర్ వరల్డ్ లో ఎంత మంది భామలున్నా! నాదైన ప్రత్యేకతని చాటకపోతే? ఎలా అంటూ ట్రీట్ ఇస్తుంటుంది. తాజాగా రుక్సార్ మరో కొత్త ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా చిట్టిపొట్టి దుస్తుల్లో గ్లామర్ కా బావ్ అనిపించే లుక్ లో ఆకట్టుకుంటుంది. కురచ దుస్తుల్లో రుక్సార్ అందాల దాడి వావ్ అనిపించకుండా ఉండలేదు. కురచ దుస్తుల్ని కవరప్ చేస్తూ జీన్స్ జాకెట్ ధరించింది. ఇక అమ్మడి టోన్డ్ బాడీని మాత్రం తనదైన శైలిలోనే ఆవిష్కరించింది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్‌గా మారింది. రుక్సార్ అభిమానులు చూసి ఆస్వాదించకుండా ఉండలేకపోతున్నారు. మరి ఈ రకమైన ఎలివేషన్లు కొత్త అవకాశాలకు దారులు వేస్తున్నాయా? అంటే అదీ అంత ఈజీ కాదనే చెప్పాలి. ఇన్ స్టా ఎలివేషన్లు కేవలం అక్కడివరకూ పరిమితమవుతున్నాయి. అతికొద్ది మంది మాత్రమే ఇన్ స్టా క్రేజ్ తో అవకాశాలు అందుకోగల్గుతున్నారు. మరి ఆ వరుసలో రుక్సార్ నిలవాలని ఆశిద్దాం.

# 370 రద్దుపై తీర్పు ఉజ్వల భవిష్యత్తుకు వాగ్దానం

## పోరాటం చేస్తామన్న కశ్మీరీ పార్టీలు




న్యూఢిల్లీ, డిసెంబర్ 12 (జిఎన్ఎస్): జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన ఆర్టికల్ 370 రద్దును సమర్ధిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కశ్మీర్ పార్టీలు వ్యతిరేకించగా, మిగిలిన పార్టీలు స్వాగతించాయి. సుప్రీం తీర్పును బీజేపీ, కాంగ్రెస్, శివసేన ఉద్దవ్ వర్గం స్వాగతించగా, కశ్మీర్ పార్టీలు నేషనల్ కాన్ఫరెన్స్, డీపీఏపీ పార్టీ వ్యతిరేకించాయి. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం తీర్పును చారిత్రకమైనదిగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ తీర్పు కేవలం చట్టపరమైంది మాత్రమే కాదన్న ఆయన, జమ్ము కశ్మీర్‌కు ఉజ్వల భవిష్యత్తుకు వాగ్దానమని, అక్కడి సోదరసోదరీమణులకు ఆశాకిరణమని ట్వీట్ చేశారు. "సుప్రీంకోర్టు ధర్మాసనం లోతైన జ్ఞానంతో ఐక్యతా సారాంశాన్ని మరింత బలపరిచింది. ప్రగతి ఫలాలు ఆ రాష్ట్ర ప్రజలకు చేరకుండా ఆర్టికల్ 370 అడ్డుకుంది. అలా నష్టపోయిన బలహీన, అట్టడుగు వర్గాలకు ప్రయోజనాలు అందించేందుకు నిబద్ధతతో ఉన్నాం'. ఆర్టికల్ 370 రద్దు అణగారిన వర్గాల హక్కులను పునరుద్ధరించిందని, వేర్పాటువాదం, రాళ్లదాడులు సమసిపోయాయని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ట్వీట్ చేశారు. ఆ ప్రాంతమంతా ఇప్పుడు మధురమైన సంగీతం, సాంస్కృతిక వైభవంతో విరాజిల్లుతోందన్నారు. ఈ తీర్పుతో ఐక్యత మరోసారి కొనసాగిందని చెప్పారు. సుప్రీం తీర్పును స్వాగతిస్తోందని ఆపార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. జమ్ముకశ్మీర్‌ను జాతీయ భావజాలంలో చేర్చే చారిత్రక పనిని మోదీ ప్రభుత్వం చేసిందని, ఇందుకు కోట్లాది ప్రజల తరపున ప్రధానికి కృతజ్ఞతలంటూ ట్వీట్ చేశారు. ఆర్టికల్ 370 రద్దును సుప్రీం సమర్థించడాన్ని కశ్మీర్‌కు చెందిన పార్టీలు నిరాశ వ్యక్తం చేశాయి. ఈ తీర్పుతో తీవ్ర నిరాశ చెందానన్నారు నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా. కానీ నిరుత్సాహం మాత్రం పడబోమని, జమ్ముకశ్మీర్ ప్రయోజనాల కోసం పోరాటం కొనసాగిస్తామని ట్వీట్ చేశారు. "జమ్మూకశ్మీర్ అనేక ఎత్తుపల్లాలను చూసింది. ఈ తీర్పుతో మనం నిరాశ చెందకూడదు. ఆర్టికల్ 370 తాత్కాలిక నిబంధన అని పేర్కొంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం మన ఓటమి కాదు. దేశప్రజలు దీనిని పండుగ జరుపుకొంటున్నారు. కానీ ఈరోజు జమ్ముకశ్మీర్ జైలుగా మారిపోయింది. ఉదయం 10 గంటలలోపు దుకాణాలను తెరవవద్దని ఆదేశించారు. మేమంతా గృహ నిర్బంధంలోనే ఉన్నాం. ఇది చాలా కాలంగా జరుగుతున్న రాజకీయ యుద్ధం. దీంట్లో ఎంతో మంది తమ జీవితాలను త్యాగం చేశారు. దీనికోసం కలిసికట్టుగా పోరాడాలి.' ఈ తీర్పు తనను తీవ్ర నిరాశపరిచిందని ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ వ్యవస్థాపకుడు గులాంనబీ ఆజాద్ వ్యాఖ్యానించారు. ఈ తీర్పు దురదృష్టకరమని, అయితే దాన్ని అంగీకరించక తప్పదని వివరించారు. సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో జమ్ముకశ్మీర్ ప్రజలు సంతోషంగా లేరని చెప్పారు. మరోవైపు సుప్రీం కోర్టు తీర్పును కాంగ్రెస్ స్వాగతించింది. కేంద్రం వీలైనంత త్వరగా జమ్ముకశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని ఆ పార్టీ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి విజ్ఞప్తి చేశారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హెూదాను పూర్తిగా పునరుద్ధరించాలన్నారు. శివసేన నేత ఉద్ధవ్ ఠాక్రే స్వాగతించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో కలిపి వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

# దేశ నాయకత్వానికి యువత సిద్ధంగా ఉండాలి

- 2047నాటికి స్వాతంత్ర్యం వచ్చి నూరేళ్ళు
- వికసిత్ భారత్ ఏ2047 వేదిక ద్వారా ప్రధాని మోడీ సందేశం
- యువత ఏ ఆలోచన చేసిన అభివృద్ధి చెందిన భారత్ కోసం అని నినదించాలని పిలుపు



ఏఎన్‌యు, డిసెంబర్ 12 (జిఎన్ఎస్) : వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో అంతే వేగంగా భారతదేశం కూడా అభివృద్ధిలో దూకుడును కొనసాగించటం గమనార్హం. ఇప్పటివరకు అభివృద్ధి చెందుతున్న దేశం గానే భావిస్తున్న భారత్ కు లివికసిత్ భారత్ ఏ2047/ వాయిస్ ఆఫ్ యూత్‌లి అనే కార్యక్రమాన్ని ప్రారంభించి మోడీ సందేశం ఇచ్చారు. అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించేందుకు యువత సిద్ధంగా ఉండాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. సోమవారం వర్చువల్‌గా యూనివర్సిటీల వీసీలు, విద్యాసంస్థల నిర్వాహకులు, అధ్యాపకులు ను ఉద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడారు. అభివృద్ధి చెందిన దేశాలు సైతం ప్రపంచం మొత్తం భారత దేశాన్ని నిచితంగా పరిశీలిస్తుందన్నారు. దేశంలో మార్పునకు యువతే ప్రధాన భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. అటువంటి మార్పుకు వారే లబ్ధిదారులుగా ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సోమవారం వర్సిటీలోని డైక్ మన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన వర్చువల్ సమావేశంలో యూనివర్సిటీలోని కళాశాలల ప్రిన్సిపాల్స్ ,అధికారులు, విభాగాధిపతులు, కోఆర్డినేటర్లు, అధ్యాపకులు పాల్గొని ప్రధాని మోడీ సందేశాన్ని తిలకించారు. యువత సమయం వృధా చేయకుండా దేశాన్ని అభివృద్ధి చేసేందుకు ఖర్చు చేయాలని కోరారు. దేశానికి నాయకత్వం వహించేందుకు జాతీయ అంశాలకు ప్రాధాన్యత తెచ్చేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆయా విద్యాసంస్థల నిర్వాహకులపై ఉందన్నారు . భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 2047 నాటికి 100 ఏళ్ళు పూర్తికానుందని ఈ క్రమంలో భారత్ ను ఆర్థిక, సామాజిక, వృత్తిపరమైన, పర్యావరణ వంటి అనేక రంగాలలో అభివృద్ధి, సమతుల్యత, సుపరిపాలన వంటి అంశాల్లో అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలని వివరించారు. ఇందులో ప్రధాన భూమిక యువతకు కేటాయించారు.

# సిఐ ఫిరోజ్ సేవా దృక్పథం ప్రశంసనీయం

## వక్ఫ్ బోర్డ్ జిల్లా సెక్రటరీ గడ్డం మస్తాన్ వలి



చీరాల, డిసెంబర్ 12(జిఎన్ఎస్) : సిఐ ఫిరోజ్ సేవాదృక్పథం ప్రశంసనీయమని బాపట్ల జిల్లా వక్ఫ్ బోర్డ్ సెక్రటరీ గడ్డం మస్తాన్ వలి అన్నారు. చీరాలకు చెందిన కలిగిరి సిఐ మహమ్మద్ ఫిరోజ్ పుట్టినరోజు సందర్భంగా సిఐ ఫిరోజ్ సతీమణి జరీనా కుటుంబ సభ్యులతో కలిసి పర్చూరు నియోజకవర్గ పరిధిలోని మార్టూరు విజయనగర్ కాలనీలోని వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా వక్ఫ్ బోర్డ్ సెక్రటరీ గడ్డం మస్తాన్ వలి, మార్టూరు పంచాయతీ సెక్రటరీ తన్నీరు. శ్రీనివాసరావు, సచివాలయం సెక్రెటరీ మీరావలి, హెూంగార్డ్ నాగూర్, ఎంపీటీసీ కరీముల్లా, జానీ భాషా, రఫీ, కరీంభాషా, ఆశ్రమ నిర్వాహకుడు తన్నీరు శివ రాజేష్ పాల్గొన్నారు. ఆశ్రమం నిర్వాహకుడు తన్నీరు శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

# సెయింట్ ఆన్స్ లో ప్రారంభమైన అటల్ ఫ్యాకల్టి డెవలప్మెంట్ ప్రోగ్రామ్




వేటపాలెం, డిసెంబర్ 12(జిఎన్ఎస్) : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి చీరాలలో ఎ.ఐ సి.టి.ఇ. సహకారంతో డిసెంబర్ 11 నుండి 16 వరకు అధ్యాపకులకు ఫ్యాకల్టి డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించినట్లు కళాశాల కరస్పాండెంట్ యస్.లక్ష్మణ రావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానోధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాల రావు మట్లాడుతూ ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సహకారంతో తమ కళాశాలలోని ఎలక్ట్రిల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫ్యాకల్టి డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను ప్రారంభించడం జరిగిందని, ఈ ప్రోగ్రమ్ డిసెంబర్ 11 నుండి 16 వరకు జరుగుతుందన్నారు. అనంతరం ఇ.ఇ.ఇ విభాగాధిపతి, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ యస్.వి.డి అనిల్ కుమార్ మాట్లాడుతూ పవర్ కన్వర్టర్స్ అండ్ కంట్రోల్ టెక్నిక్స్ ఇన్ మైక్రో గ్రిడ్స్ అండ్ ఎలక్ట్రికల్ వెహికల్స్ అనే అంశంపై అధ్యాపకులకు జరిగే ఫ్యాకల్టి డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లో మొదటి రోజు ఏపీ యస్.ఆర్.యమ్ యూనివర్సిటి డాక్టర్ సత్య వీర్ సింగ్ పాల్గొని, మ్యాథమాటిక్స్ మోడలింగ్ అఫ్ మైక్రో గ్రిడ్స్ గురించి అధ్యాపకులకు అవగాహన కల్పించారు. సాయంత్రం విజయవాడ పి.వి.పి సిద్దార్ధ ఇంజనీరింగ్ కళాశాల డాక్టర్. యమ్.వి.రమేష్ పాల్గొని యన్ ఒవర్ వ్యూ ఆఫ్ ఎలక్ట్రికల్ వెహికల్స్ పై అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ తులసి నరసింహ ప్రసాద్ కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారు.

# ఆర్టిఐ కమిషనర్ కు ఆత్మీయ పూర్వక ఘన సన్మానం



వేటపాలెం, డిసెంబర్ 12 : ఆర్టిఐ కమిషనర్ శ్యామ్యూల్ జోనా ధన్ ను, తెలుగు దేశం పార్టీ యువ నేత పొగడ దండ రవి కుమార్ అత్యంత ఘనంగా సన్మానించారు. సమాచార హక్కు చట్టం సక్రమంగా అమలు అయ్యేలా, ఆర్టిఐ కమిషనర్‌గా శ్యామ్యూల్ జోనాధన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా ఆర్టిఐ కమిషనర్ జోనాధన్ మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఎటువంటి సమాచారమైన అడిగే హక్కు, పౌరునిగా ప్రతిఒక్కరికి ఉందని, ఆర్.టి.ఐచట్టం పౌరునిచేతిలో బ్రహ్మాస్త్ర మని, ఆర్టిఐచట్టాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఢిల్లీలో నేషనల్ ఫెలోషిప్ అవార్డు అందుకున్న సవిలి రాజేష్



కాకినాడ రూరల్, డిసెంబర్ 12(జిఎన్ఎస్) : కరప: కృషితో నాస్తి దుర్భిక్షం అనే మాటకు ఎవరైతే కృషి పట్టుదలతో పని చేస్తారో వారి కృషికి, కష్టానికి ఫలితం తప్పనిసరిగా దక్కుతుందని పెద్దల మాట కరప మండలం వేలంగి గ్రామానికి చెందిన సవిలే రాజేష్, అంబేద్కర్ భావజాలాన్ని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు గత 15 సంవత్సరాలుగా కృషి చేస్తున్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మొక్కవోని దీక్షతో ముందుకెళుతూ నేడు ఢిల్లీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు అందుకున్నారు. రచయితగా చిన్న ప్రయత్నం, దళిత చైతన్య దీపికలు, కూలి ఉద్యమ నిర్మాత సాపే అప్పలస్వామి వంటి రచనలు ఆయనకు ఎంతో పేరు ప్రతిష్టలను తెచ్చిపెట్టాయి. ఈ రచనలు చేసినందుకు హైదరాబాద్ రవీంద్రభారతలో విశ్వ కళా మండలి వారు ట్రూ ఇండియన్ అనే అవార్డును ప్రధానం చేశారు. యానం గ్రామవాసి రచయిత, ప్రముఖ జర్నలిస్ట్, పునుగుమట్ల విష్ణుమూర్తి అవార్డు ప్రధానంగా పాల్గొన్నారు. అంబేద్కర్ చేసిన కులాల అభివృద్ధికి రాజేష్ తన రచనల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యం తీసుకువచ్చారని పలువురు వత్తలు కొనియాడారు. ఈ సందర్భంగా కడప మండల అంబేద్కర్ యువజన సేవా సంఘం అధ్యక్షులు చిన్న వెంకటేశ్వరరావు, మాతా అప్పారావు, సాదే వీరరాఘవులు, యువజన సేవా సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సామర్లకోటలో ఎముకల సాంద్రతపై మెగా వైద్య శిబిరం

## శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ మహెూన్నత్ మాధురీలు



సామర్లకోట, డిసెంబర్ 12 : సామర్లకోట విజన్ ఆసుపత్రి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆసుపత్రి సామాజిక సేవ కార్యక్రమాల్లో బాగంగా సోమవారం ఎముకల సాంద్రత, నరాల పనితీరుపై ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సామర్లకోట అన్నపూర్ణ కళ్యాణ మండపంలో విజన్ ఆసుపత్రి ఎండీ డా. మహెూన్నత్ ఆధ్వర్యంలో ఈ మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించగా సుమారు 3వందల మందికి పైగా ఉచిత వైద్యసేవలు పొందారు. ఈ సందర్భంగా డా. మహెూన్నత్ మాట్లాడుతూ ఎంతో అరుదుగా నిర్వహించే ఎముకల సాంద్రత పరీక్షలు శిబిరాలను ప్రజలు ఉపయోగించుకుని రూ.12 వేలు విలువగల ఎముకల సాంద్రతపై, న్యూరోపతి స్క్రీనింగ్ టెస్ట్ లను కూడా ఉచితంగా పొందే అవకాశాన్ని కల్పించినట్లు చెప్పారు. కాగా ఈ శిభిరంలో దృష్టి ఐకేర్ ఎండి డా. మాధురి, డాక్టర్ రవి, సాంకేతిక నిపుణులు, ఆసుపత్రి సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని సేవలందించారు.

# ఆఖరి సోమవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులతో ఆలయం కిటకిట





సామర్లకోట, డిసెంబర్ 12: పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వర ఆలయంలో కార్తీక మాసం ఆఖరి సోమవారం ఆలయం భక్తులతో కిటకిట లాడింది. కార్తీక ఆఖరి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. స్వామివారికి చేపట్టే తొలిపూజ సయానికే తెల్లవారు జాము 4 గంటలకు భక్తులు తరలి రాగా స్వామివారి గర్భగుడి ప్రాంగణం కిటకిట లాడింది. ఆలయ పండితులు భీమేశ్వర స్వామికి పంతామృతాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించి ప్రత్యేక రీతిలో అలంకరించారు. అనంతరం భక్తుల దర్శనానికి అనుమతించారు. తదుపరి దర్శన కార్యక్రమాలు కొనసాగాయి. భక్తులు ఆలయ ధ్వజస్తంభం వద్ద, మారేడు వృక్షం వద్ద ఆలయ ప్రాంగణాల్లో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే తెల్లవారు జామున ఆలయంలో గో పూజ, మహా గణపతి పూజ, లక్షపత్రి పూజ, మహా హెూమం పూజలను ఘనంగా జరిపించారు. భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమాలు, ప్రసాద వితరణ చేపట్టారు.

### 12న కోటి దీపోత్సవం

సామర్లకోట భీమేశ్వర ఆలయంలో కార్తీక మాసం ముగింపు పూజల్లో బాగంగా 12వ తేదీ సాయంత్రం 6 గంటలకు కోటి దీప అలంకరణ పూజలు ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ ఉత్సవ అధికారి అల్లు వెంకట దుర్గా భవాని, ఇంఛార్జి ఆలయ అధికారి వెంకట సూర్య నారాయణలు చెప్పారు. వారు విలేఖర్లతో మాట్లాడుతూ ఆలయ దీపారాధన కమిటీ, దేవాదాయ అధికారుల ఆధ్వర్యంలో కార్తీక అమావాస్య రోజున నిర్వహించే ఈ పూజల్లో భక్తులు వెలాదిగా తరలి రావాలని తెలిపారు. అలాగే 13వ తేదీ బుధవారం పోలి పాడ్యమి సందర్భంగా మధ్యాహ్నం నుంచి భీమేశ్వర స్వామికి వెండి జటాఝుట అలకరణ, అమ్మవారికి రజిత చీర అలంకరణ పూజలు నిర్వహించ నున్నట్లు వారు చెప్పారు. ఈ పూజలతో ఈ ఏడాది కార్తీక మాస పూజలు ముగించి తదుపరి సంక్రాంతి పడిగా ఏర్పాట్లకు వెలుతున్నందున పవిత్ర కార్తీక మాస ఆఖరి పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భీమేశ్వరుని ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా ఆలయ అధికారులు తెలిపారు...

# నియోజక వర్గంలో వర్షాలకు దెబ్బతిన్న వరికి హెక్టార్‌కి రూ 30వేలు, మిర్చికి రూ.50 వేలు ఇవ్వాలి

## మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు నెట్టెం రఘురాం



గంపలగూడెం, డిసెంబర్ 12(జిఎన్ఎన్) : మండలం పెనుగొలను గ్రామంలో మొన్నటి వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించటం జరిగింది. ప్రధానంగా వరి,మిర్చి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దాదాపు



10,500 హెక్టార్లలో మిర్చి, 17500 ఎకరాల్లో వరి దెబ్బతిన్నాయి. ఒక్క మండలంలోనే అన్నివేల ఎకరాల పంటలు దెబ్బతిన్నాయి. స్థానిక రైతు వెంకటరావు 5 ఎకరాల్లో మిర్చి వేశారు, దాదాపు లక్ష రూపాలయపైన పెట్టుబడి పెట్టారు. కాయ పూర్తిగా ఈళ్ల వచ్చింది, సగం పండు, సగం పచ్చి వున్న స్థితిలో ఈ వర్షాలు వచ్చాయి. సుమారు 78 గంటలపాటు నీళ్లలోనే పొలాలు ఉండిపోయిన స్థితిలో ఇక ఏ మాత్రం పనికిరాని స్థితిలో మిర్చి పూర్తిగా పోయింది. అలాగే వరి వేల ఎకరాలలో పోయింది, ఈ సంవత్సరం మొదట్లో వర్షాభావ పరిస్థితులు, దానిని ఎదుర్కొని మరి రైతులు కష్టపడి సాగుకు ముందుకు వచ్చారు. ఇప్పుడు తుపాను ప్రభావంతో వర్షాలకు వేల ఎకరాల్లో పంటలు నష్టపోయిన పరిస్థితి. ఉత్పాతాలు జరిగినప్పుడు గత టీడీపీ ప్రభుత్వంలో పంటలను ఎలా రక్షించాలి, పాడైపోతే ఏ రకంగా పరిహార ఇవ్వలో దానికి కావాల్సిన కార్యాచరణను ముందుగా తీసుకోవటం జరిగేది. ఆ రకంగా ఇచ్చాం కూడా అన్నారు. వరికి దాదాపు హెక్టార్‌కి రూ.20,000 ఇచ్చాము, కానీ జగన్ మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పరిపాలన కాలంలో మధ్యలో ఇలాంటి ఉత్పాతాలు జరిగినప్పుడు కేవలం రూ.15,000 ఇచ్చి చేతులు దులుపుకున్న పరిస్థితి, అలాగే మిర్చి ఏం పాడుకాలేదని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు, కానీ మిర్చి రైతులు లక్షల్లో నష్టపోయారు. వరికి హెక్టార్‌కి రూ.30వేలు, మిర్చికి రూ.50వేలు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. జగన్ మోహన్‌రెడ్డి రైతు బాంధువుడని చెప్పుకుంటూ, రైతు భరోసా కేంద్రాల పేరుతో ఇప్పటిదాకా పబ్బం గడుపుతావున్నాడు. ఎక్కడా కూడా రైతు భరోసా ఇచ్చే పరిస్థితి లేదు, రైతులు ఆందోళనలో ఉన్నారు, ఇబ్బందుల్లో ఉన్నారు. నిన్న రాష్ట్రంలో నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. సత్వరమే ప్రభుత్వ అధికార యంత్రాంగం కదిలి ఈ ఒక్క మండలంలోనే ఇన్ని వేల ఎకరాల్లో పంటలు రైతులు నష్టపోతే, మిగిలిన మండలాల్లో కూడా ఆ రకంగానే సరాసరిన నష్టపోతారనేది మాకున్నటువంటి అంచనా, కావాల్సిన నష్టపరిహారం తక్షణమే ప్రభుత్వం అందించాలి. ఖరీఫ్ పంట పూర్తిగా నష్టపోయారు, వచ్చే పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ సవాల దేవదత్ , పోలీస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీరా, నియోజకవర్గ పరిశీలకుడు చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షులు రేగళ్ల వీరరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవభక్తుని సీతారాం ప్రసాద్, మాజీ జడ్పీటీసీ దిరిశాల వెంకట కృష్ణ రావు, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు దొడ్డ లక్ష్మణ రావు, నియోజకవర్గ తెలుగురైతు ప్రధాన కార్యదర్శి జంగా చెంచిరెడ్డి, సాగర్ లెఫ్ట్ కెనాల్ మాజీ చెర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి, క్లస్టర్ ఇంచార్జి గువ్వల వెంకటేశ్వర రెడ్డి, ఆకుల రాధ, షైక్ సుభాని, పంది వెంకటరావు, నంబూరి శ్రీనివాస రావు, ఇనగంటి మధుసూదన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

జగ్గయ్యపేట, డిసెంబర్ 12 : స్థానిక 2వ వార్డు ఇండోర్ స్టేడియం వెనుక రోడ్డు సరిగాలేదని గడప గడప కు మన ప్రభుత్వం లో భాగంగా వార్డు పర్యటనలో ఉదయభాను పాల్గొన్న సమయంలో కౌన్సిలర్ కొలగాని రాము మరియు వార్డు ప్రజలు తెలియజేయగా, మున్సిపల్ ప్రత్యేక నిధులతో ఏర్పాటు చేయబోతున్న రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర. జగ్గయ్యపేట పట్టణం నందు అభివృద్ధి పనులు విజయవంతంగా నడుస్తున్నాయని, 9.6లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆలోచనలను అనుసరించి పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము, వైఎస్సార్సీపీ నాయకులు తన్నీరు నాగేంద్ర, తిరుమల రావు, మున్సిపల్ ఏఈ హనుమంతరావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

**IndoStar Home Finance Private Limited** INDOSTAR

**Regd. Office: -** Unit No. 305, 3rd Floor, Wing 2/E, Corporate Avenue, Andheri- Ghatkopar Link Road, Chakala, Andheri (East), Mumbai – 400093
**CIN :** U65990MH2016PTC271587 **Tel:** +91 22 45107701
**Email:** contact@indostarhfc.com; **Website:** www.indostarhfc.com

**నోటీస్**

డోర్ నెం. 86-26-13/1 వద్ద ఉన్న కంపెనీ బ్రాంచ్ ఆఫీస్, 2021, మాస్టర్ డైరెక్షన్ - నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (రిజర్వ్ బ్యాంక్) డైరెక్షన్స్, 2021లోని పేరా 93 ప్రకారం నోటీసు ఇవ్వబడింది. డోర్ నెం. 86-26-13/1, రెండవ అంతస్తు, మేడమీద ఎస్‌బీఐ, విఐపురం, తిలక్‌రోడ్, రాజమండ్రి, పిన్ కోడ్ - 533106 బ్రాంచ్ కార్యాలయం 13 మార్చి, 2024 పనివేళల ముగింపు నుండి మూసివేయబడుతుంది. ఎందుకంటే కార్యాలయ కార్యకలాపాలు దగ్గరలో ఉన్న 80-23-21, జయశ్రీ గార్డెన్స్, రెవిన్యూ, జె.ఎన్.రోడ్, వార్డు నెం. 29, రాజమండ్రి,ఆంధ్రప్రదేశ్-533103. ఏదైనా సహాయం అవసరమైతే, మీరు పైన పేర్కొన్న విధంగా సమీపంలోని బ్రాంచ్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు లేదా contact@indostarhfc.comకి ఇమెయిల్ పంపవచ్చు.
ఈ నోటీసును కంపెనీ వెబ్‌సైట్ (www.indostarhfc.com)లో యాక్సెస్ చేయవచ్చు.

ఇండోస్టార్ హెూమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోసం
ఎస్‌డి/-
నిధి సదాని
కంపెనీ సెక్రటరీ

తేదీ:12-12-2023

Printed by **DAVULURI HANAUMANTHA RAO** Published by **DAVULURI HANAUMANTHA RAO** Owned by **DAVULURI HANAUMANTHA RAO** and Printed at **Janam Printers,** D.No.11-846,Old Bank Road, IInd Line, Nagaralu, Amaravathi Road, Guntur A.P. and Published at D.No.11-846,Old Bank Road, IInd Line, Nagaralu, Amaravathi Road, Guntur Andhra Pradesh, A.P.,Editor:**DAVULURI HANAUMANTHA RAO**.Cell: 9949629267;email.nvsjanam@gmail.com,web: www.nvsjanam.com.